RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 ‖ సంచిక : 08 ‖ ఆదిలాబాద్ ‖ ఆదివారం, మే 11, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## జాతీయ రక్షణ నిధికి ఒక నెల జీతం ఇస్తున్నా...

-బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తన ఒక నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి ప్రకటించారు. పహల్గామ్ సంఘటనలో అమాయకులను వారి కుటుంబాల ముందే దారుణంగా హత్య చేసిన దృశ్యాల ను, దేశం మొత్తం కన్నీటితో దిగ్భ్రాంతి చెందింది మరియు మన సైన్యం ఆ ఉగ్రవాదులను అంతం చేయాలని కోరుకుంది. సైన్యం దేశ ప్రజల మనోభావాలను గౌరవించి, “ఆపరేషన్ సిందూర్” పేరుతో ఉగ్రవాదులపై తన చర్యలను ప్రారంభించింది. జాతీయ రక్షణ నిధికి విరాళాలు మరియు ఇతర అన్ని మార్గాల ద్వారా మన సైన్యానికి మద్దతుగా నిలబడటం ప్రతి పౌరుడి విధి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## ఎన్నికల కమిషన్‌తో సీపీఐ(ఎం) భేటీ

### చర్చల్లో జాతీయ, రాష్ట్ర పార్టీలు

న్యూఢిల్లీ, మే 10 : భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సంప్రదింపులను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం నిర్వచన్ సదన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి.. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఏ. బేబీ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీల అధ్యక్షులతో ఈసీఐ నిర్వహిస్తున్న సంప్రదింపుల్లో భాగంగా ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు తమ సూచనలు, ఆందోళనలను నేరుగా ఎన్నికల సంఘంతో పంచుకునేందుకు వీలుగా నిర్మాణాత్మక చర్చలు జరిగాయి.

ఈ చర్చలు ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్ఠం చేయడంలో, ప్రస్తుత చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లో అన్ని పక్షాలతో కలిసి పనిచేయడంలో భాగంగా ఉన్నాయని ఈసీఐ పేర్కొంది.ఇంతకుముందు మే 6న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు కుమారి మాయావతి నేతృత్వంలోని ప్రతినిధి బృందం, మే 8న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా నేతృత్వంలోని బృందం ఎన్నికల సంఘంతో సమావేశమైన విషయం తెలిసిందే. ఇప్పటివరకు మొత్తం 4,719 సమావేశాలు వివిధ రాజకీయ పార్టీలతో జరిగాయి. వీటిలో 40 సమావేశాలు సీఈఓలు, 800 సమావేశాలు డీఈఓలు, 3,879 సమావేశాలు ఈఆర్‌ఓలు నిర్వహించగా, 28,000 మందికి పైగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.ఈ సంప్రదింపులు ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, సమర్థతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎన్నికల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది.

## శంషాబాద్ ఎయిర్ పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం

-సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి



హైదరాబాద్: నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి. మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు.

**బాణసంచా కాల్చడంపై నిషేధం: సీపీ సీవీ ఆనంద్...**

హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## దొరల పాలన కోసం దోపిడీదారులు ఏకమవుతున్నారు..

# తస్మాత్ జాగ్రత్త

- కెసిఆర్ నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం
- రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా?
- అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు
- పదేళ్లు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పిప్పి చేశారు
- కెసిఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాన్ని మేము ఆపలేదు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీదారులు ఏకమవుతున్నారు తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని డిప్యూటీ సీఎం అన్నారు. కెసిఆర్ నువ్వు నీ కుటుంబం నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్ హౌస్ లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని వారి చేతికి అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు అన్నారు. పదేళ్ల కాలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు, ఏ ఒక్క దళితునికి మూడెకరాల భూమి పంపిణీ చేయలేదు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు, ప్రతి మండలంలో కేజీ టు పీజీ పాఠశాలలో నెలకొల్పుతామన్నారు దాన్ని పక్కన పడేశారు.

7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదు



అన్నారు. వద్దు బాబు అని అంతా చెప్పినా వినకుండా లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలిపోయింది అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కేసిఆర్ కుటుంబం మాట్లాడుతుందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం కేసిఆర్ ఇది కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. కెసిఆర్ కు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. 10 సంవత్సరాలు పాటు పాలించిన కేసీఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదు అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.

కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి వంటి ఏ పథకాన్ని ఆపలేదు రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం కేసిఆర్ ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే.. మహిళలని చూడకుండా గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టింది అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు.కెసిఆర్ నీలాగా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడీ చేయడానికి అధికారంలోకి రాలేదని డిప్యూటీ సీఎం అన్నారు.రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరామా ప్రభుత్వం కల్పించింది, అయితే మహిళలు తిరగొద్దు ఉచిత బస్సు ప్రయాణం బాగాలేదని సీఎం కేసీఆర్ అంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. కెసిఆర్ 10 ఏళ్లపాటు నీటిపారుదల ప్రాజెక్టులను గాలికి వదిలేస్తే మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. ప్రతి మహిళా ఆత్మగౌరవంతో బ్రతికేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక వద్దగా ముందుకు వెళుతుంది అందులో భాగంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాల మహిళలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

## కాల్పుల విరమణను స్వాగతిస్తున్నాం..

-సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ

భారత్ ,పాకిస్తాన్ మధ్య తక్షణమే అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ ప్రకటన సానుకూలంగా ఉంది. దీన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు దేశాల ప్రజలు శాంతి కోసం చేసిన కృషిని అభినందిస్తున్నామని తెలిపారు.

ఇప్పటికైనా పాకిస్తాన్ తన సరిహద్దులలో ఉగ్రవాద కార్యకలాపాలను అంతం చేయాలని హితవు పలికారు. ఇక నుండి ఎలాంటి ఘర్షణలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు

### తేల్చి చెప్పిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



న్యూఢిల్లీ మే 10 : ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. భవిష్యత్తులోనూ ఉగ్రవాదంపై దృఢంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన కాల్పుల విరమణను ఆయన ప్రస్తావించారు. అన్ని సైనిక చర్యలను నిలిపివేయడానికి భారత్, పాకిస్థాన్ ఒక అవగాహనకు వచ్చాయని ఎస్ జైశంకర్ తెలిపారు. అలాగే ఉగ్రవాదంపై వైఖరికి భారత్ రాజీపడబోదని అన్నారు. ‘భారత్, పాకిస్థాన్ దేశాలు కాల్పుల విమరణ, సైనిక చర్యపై ఒక అవగాహన కుదుర్చుకున్నాయి. అన్ని రూపాలు, వ్యక్తీకరణలలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన, రాజీలేని వైఖరిని భారత్ నిరంతరం కొనసాగిస్తుంది. ఇది అలాగే కొనసాగుతుంది’ అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో భారత్ చేపట్టిన సైనిక చర్యల వల్ల గత కొన్ని రోజులుగా భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి.

అయితే పాక్ మిలిటరీ సంప్రదింపుల కారణంగా కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని వెల్లడించారు.

## కాల్పుల విరమణకు అంగీకరించిన భారత్

### అధికారికంగా ప్రకటించిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



న్యూ డిల్లీ మే 10: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో గత కొన్ని రోజులుగా భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు ఇవాళ్టితో తెరపడింది. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు భారత్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఒక ప్రకటన చేశారు. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు.ఇవాళ మధ్యాహ్నం 3.35 గంటలకు పాకిస్థాన్ డీజీఎంవో, భారత డీజీఎంవో మధ్య ఫోన్‌లో చర్చలు జరిగాయని, రెండు దేశాలు కాల్పుల విరమణను అంగీకరించాయని మిస్రీ వెల్లడించారు. ఈ నెల 12న సాయంత్రం 5 గంటలకు ఇరుదేశాల డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని చెప్పారు. ఈ సాయంత్రం నుంచి భూ, గగన, సముద్ర తలాల నుంచి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపారు.కాగా, భారత విదేశాంగ శాఖ ప్రకటనకు కొద్ది సేపటి ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సంచలన ప్రకటన చేశారు. భారత్, పాకిస్థాన్ దేశాలు పూర్తిస్థాయి కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని తెలిపారు. అమెరికా రెండు దేశాలతో రాత్రంతా జరిపిన చర్చలు ఫలించాయని పేర్కొన్నారు. కాల్పుల విరమణకు అంగీకరించినందుకు రెండు దేశాలను అభినందించారు.

## కాల్పుల విరమనను భారత్, పాకిస్థాన్ దేశాలు ఒప్పుకున్నాయి : డొనాల్డ్ ట్రంప్

న్యూ డిల్లీ మే 10 (:భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ హ్యాండిల్‌లో సంచలన ప్రకటన చేశారు. భారత్, పాకిస్థాన్ దేశాలు తక్షణమే పూర్తిస్థాయిలో కాల్పులను విరమించేందుకు ఒప్పుకున్నాయని ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తన కథనంలో పేర్కొన్నది.గత నెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి యావత్ భారతదేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆ దాడిలో ఉగ్రవాదులు ఏకంగా 26 మంది పర్యాటకులను కాల్చిచంపడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ దాడికి పాల్పడింది పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులేనని తేలడంతో భారత్ రగిలిపోయింది. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై సర్జికల్స్ స్ట్రైక్స్ చేస్తోంది. అందుకు ప్రతిగా పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పులు జరుపుతూ కవ్వింపులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజా హెచ్చరికలు చేసింది.

# సంపాదకీయం

## ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహోర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది.

భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్ఓసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్టర్న్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ డిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది.ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమైనాయి. ఎల్ఓసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముంటుంది?భారత్‌లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది. లాహోర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయి లాహోర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్‌లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్‌లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఒకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్‌లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది.అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్‌కు ఏ గతి పట్టిందో విదితమే. తాలిబాన్లతో అంటకాగిన పాకిస్తాన్‌కు ప్రస్తుతం అఫ్ఘానిస్తాన్ కు తీవ్రమైన శత్రుత్వం నెలకొంది. పాక్‌లో అంతర్యుద్ధం చెలరేగింది. పాక్‌లోని బలూచిస్తాన్, సింధ్‌లతో పాటు పాక్‌లోని పలు ప్రాంతాల ప్రజలు పాక్ పాలకులకు, సైన్యానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరు కొనసాగిస్తున్నారు. పాక్ పాలకులపై అక్కడి ప్రజలకు నమ్మకం లేదు. ప్రస్తుత భారత్- పాక్ సరిహద్దులు బాంబులతో దద్దరిల్లుతున్నాయి.

పలుచోట్ల పాక్ ప్రతీకార దాడులకు తెగబడుతూ క్షిపణులను ప్రయోగిస్తున్నది. పాక్ క్షిపణులను భారత్ గగనతలంలోనే భస్మం చేస్తున్నది. జమ్మూ టార్గెట్‌గా పాక్ దాడులు చేస్తున్నది. పఠాన్ కోట్, శ్రీనగర్, జైసల్మీర్‌పై పాక్ డ్రోన్లను ప్రయోగించినా భారత్ వాటిని కుప్పకూల్చింది. ఏదిఏమైనప్పటికీ భారత దేశం గతంలో మాదిరిగా ప్రపంచ దేశాల ఒత్తిడికి లొంగకుండా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వశం చేసుకోవాలి.

# సాంకేతిక రంగ విజయాలు

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం (జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం) ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించ బడుతుంది. భారతదేశం 1944 లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణు పరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు 24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1998, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-I (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజనీర్ డా.అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయ వంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారత దేశాన్ని అణు దేశంగా ప్రకటించడమే కాకుండా మే 11వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి, అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం(టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజా రామన్న పాత్ర అద్వితీయం. భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంచలన విజయాలు సాధించడంలో, అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారత దేశం 1974 మే 18 తేదీన జరిపిన అణు పరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనక రామన్న కృషి అసమానం. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారత దేశపు మొట్టమొదటి భూగర్భ అణు పేలుడులో రాజా రామన్న కీలక పాత్ర పోషించారు. అణు పేలుడు పరికరం తయారీకి వెళ్ళే వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న అనేక బృందాలను ఆయన కలిసి తీసుకు వచ్చారు. రాజస్థాన్ ఎడారిలో పోఖ్రాన్ వద్ద జరిపిన ఈ అణు పరీక్ష ఫలితంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఇండియాపై ఆంక్షలు విధించాయి. ఇండియా పట్ల అణు అంటరాని తనాన్ని పాటించాయి. తాము ఒక పక్క అణ్వస్త్రాలను గుట్టలుగా పేర్చుకుంటూనే ఇండియా లాంటి మూడో ప్రపంచ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చు కోవడానికి వీలు లేదని శాసించాయి. భారత దేశ మొట్ట మొదటి అణు బాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజా రామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75 మంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు (బార్క్ అధిపతి రాజా రామన్న నాయకుడు) తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా భారత ప్రధాని ఇందిరాగాంధి, ఆమె సలహాదారు మరియు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్.హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి.ధర్ లకు తప్ప రక్షణ మంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబు నిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించ బడింది. 1997లో డాక్టర్ రాజా రామన్న స్వయంగా పోఖ్రాన్ లో పేల్చింది అణు బాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియక పోవడం గమనార్హం.

ఇక 1998 మే 11న పోఖ్రాన్-II పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి, మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా మిగిలినవన్నీ ఫిషన్ బాంబులు (అణువిచ్ఛిత్తి బాంబులు). ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1998 మే 11న ప్రారంభ మయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తి-స్థాయి అణ్వస్త్ర దేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారత దేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నాటి రాతియుగం నుంచి నేటి రాకెట్ యుగం వరకు జరిగిన మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన క్రమాభివృద్ధిదే కీలక పాత్ర. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యా రంగంలో ...విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసు కుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యా సంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేటు సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్ బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్ ల ద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యా వ్యవస్థలో, సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే, ఏ సమయంలోనైనా ఆన్ లైన్ ద్వారా విద్య అభ్యసించ వచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సెలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి. మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధి పరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు... నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభి వృద్ధికి దోహదపడ గలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హోహ్హో నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావుది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవపెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకేతర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవపెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తినుబండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అని ధూమపానం అనర్థాల గురించి హెచ్చరించినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్త్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవపెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 - డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకుడు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరసయ్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకాలలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఈయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టాడు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయయ్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండగొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారాలు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడుతున్నది పాత్రలేమో, పాత్రదారులేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది.ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది.ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలిగింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారాలను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలులో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించలేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు. ఆయన 78 సంవత్సరాల వయసులో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

# అసమాన నృత్యకళాకారిణి

ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అనుకున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నృత్య కళాకారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబొమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా(డ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని ''తకఝి కుంచు కురూప్'' ద్వారా శిక్షణ పొందారు.మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు. మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో ''మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం. ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి సర్దేశాయి

ఒకవైపు నిరంతర పరిశోధనలు, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కృషి, పరిశోధనల ద్వారా పేటెంటు హక్కులు పొందడం, నిరంతర రచనా వ్యాసంగం, అనితర సాధ్యమైన ప్రతిభ ఒక్కరికే సొంతం. అవి సాధించిన వాడు తెలుగు వాడు కావడం గర్వకారణం. ఆయనే అచ్చ తెలుగు వారైన సర్దేశాయి తిరుమల రావు. ఆయన జీవితం పలు ప్రత్యేకతల సమాహారం. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసేంత వరకూ సర్దేశాయి తిరుమలరావు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకపోవడం గమనార్హం. ఆయన పేరిట తైలసాంకేతిక రంగంలో పదకొండు పేటెంట్లు ఉండడం విశేషం. సంస్థ కేంద్ర ప్రభుత్వం యేటా ఉత్తమ పరిశోధనా సంస్థలకు ఇచ్చే బహుమతులలో ఐదు సార్లు బంగారు పతకాన్ని, పది సార్లు రజత కాంస్య పతకాలను గెలుచుకోవడం సామాన్యమైన విషయమేమీ కాదు. జాతీయ, విదేశీయ పత్రికలలో తైలసాంకేతికత మీద ఐదు వందలకు పైగా పరిశోధనా, సిద్ధాంత వ్యాసాలు వ్రాయడం ఆయనకే సుసాధ్యమైంది.సర్దేశాయి తిరుమల రావు ( నవంబర్ 28, 1928 - మే 11, 1994) వృత్తిరీత్యా తైల పరిశోధనా శాస్త్రవేత్త. ప్రవృత్తిరీత్యా సాహితీ విమర్శకుడు. ఆజన్మ బ్రహ్మచారి. కర్నూలు జిల్లా జోహారా పురంలో పేద మధ్వ బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణవేణమ్మ, నరసింగరావు దంపతులకు 1928, నవంబర్ 28న జన్మించారు. అయన పూర్వీకుడు వెంకన్న పంతులు ఆదోని నవాబు దగ్గర మంత్రిగా పనిచేసి మంత్రాలయంలో రాఘవేంద్ర మఠం స్థాపనకు తోడ్పడిన వారు. ఆదోని, అనంతపురం లలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, అనంతపురం దత్త మండల కళాశాల, తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో చదివారు. 1954లో రాజస్థాన్ రాష్ట్రం పిలానికి చెందిన బిర్లా ఇన్స్టిట్యూట్‌నుండి ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారు. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ గావించారు. ఇదిలా ఉంటే ఆయన చేసిన సాహిత్య సేవ ఎనలేనిది. ప్రతి రచననూ విమర్శనాత్మక దృష్టితో చూసే వాడు. కన్యాశుల్క నాటక కళ, సాహిత్య తత్త్వము - శివభారత దర్శనము అనే పుస్తకాలను రాశారు. మాలపల్లి మీద రచన పూర్తి చేయకుండానే ఆయన 11, 1994లో కన్నుమూశారు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. అయన సాహిత్య కృషిని గుర్తించి శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శలు మాత్రమే కాకుండా సృజనాత్మక రచనలు కొన్ని చేశారు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భూసూక్తము' అనే కథా ఉన్నాయి. అయన విషయ పరిజ్ఞానానికి, విమర్శనాదృష్టికి, అభిరుచికి అద్దం పట్టే కొన్ని చర్చలు ఇలా ఉన్నాయి.అంతేగాక భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్,సైన్స్‌టుడే మొదలైన పత్రికలలో సాహిత్య, సాహిత్యేతర అంశాలపై ఎన్నో వ్యాసాలు, ఉత్తరాలు వ్రాశారు. చర్చలు చేశారు. అసలు పేరుతో పాటుగా 'తి', 'నిశ్శంకతిమ్మణ్ణ', 'పైథోగొరస్' మొదలైన తొమ్మిది కలంపేర్లతో రచనలు చేశారు. భారత,రామాయణ,భాగవతముల ఆద్యంతముల ఆంతర్యముబీ తిక్కన స్త్రీపర్వములోని ఛందో వైవిధ్యములోని ఆంతర్యముబీ వేదవ్యాసుడు బ్రాహ్మణేతరుడా? కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా?బీ హిమలేహ్యం - శేషేంద్ర జాలంబీ మినీకవిత - మాక్సీ వ్యాఖ్యబీ తెలుగు మీద కన్నడ ప్రభావ మెంత? మాలపల్లి పై ఈస్టలిన్ ప్రభావం కలదా? లాంటి వ్యాసాలను వివిధ పత్రికలలో ప్రచురించారు. తెలుగు విశ్వ విద్యాలయం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో సర్దేశాయి తిరుమలరావు విమర్శ వ్యాసాలను విమర్శ - ప్రతివిమర్శ పేరుతో ప్రకటించింది. 1965 ప్రాంతం నుండి 1994లో కన్నుమూసేంత వరకూ భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో రాసిన వ్యాసాలను, లేఖలను, సాహితీ విమర్శలను సేకరించి జ్ఞానసింధు సర్దేశాయి తిరుమలరావు అనే పుస్తకంగా తీసుకొచ్చారు.

# ఉద్యోగాలు ఇచ్చేవారుగా యువతను తయారు చేయటమె లక్ష్యం

**మంత్రి సుభాష్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మే10(వుదయం ప్రతినిధి): (బోడపాటి వరప్రసాద్ ) ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్రంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామ లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఇతర అధికారులు లతో కలిసి మంత్రి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా రాష్ట్రంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదల్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 39 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో 11.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 26000 చదరపు అడుగుల నిర్మిత స్థలంలో కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నామన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో వివిధ రకాల పారిశ్రామిక యూనిట్ల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ లలో ప్రధానంగా సూక్ష్మ మరియు చిన్న వ్యవస్థాపకులకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చిన్నస్థాయిలో తయారీ, సేవా యూనిట్లు వాణిజ్య సంస్థలు గిడ్డంగులు అసెంబ్లింగ్ యూనిట్లను ఈ కాంప్లెక్స్ లలో ఏర్పరచుకోవచ్చన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నూతన వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తే వారికి బ్యాంకుల నుంచి లోన్లు, ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరు చేయించడంతోపాటు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో యూనిట్లు నెలకొల్పడానికి అన్ని మౌలిక వసతులు కల్పించిన గదులను కేటాయించడం జరుగుతుందన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏటా రాష్ట్రంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఇప్పటివరకు 8 లక్షల కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని మంత్రి తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 200 మంది మహిళలకు రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ ప్రాంతంలో షాపులు కేటాయించి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో సిఎస్ఆర్ నిధుల తో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. హసనాబాద్ నుంచి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏరియాకు రోడ్డు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా రాయితీలు అందించడం జరిగిందన్నారు. తద్వారా 24 మందికి ఉపాధి కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఎంతగానో కృషి చేశారన్నారు 8 నెలల లోపు సంబంధిత ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో 1300 చదరపు అడుగుల విస్తీర్ణం గల 20 యూనిట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీకుంటున్నామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న యువత పారిశ్రామిక యూనిట్లను నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ఔత్సాహిక యువకులు మంచి వ్యాపార ఆలోచనలతో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా ఔస్థాయిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంతోపాటు సబ్సిడీలు మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి అఖిల, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ ప్రసాద్, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, ఎంపీపీ అంబటి భవాని ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కొండపాక మండల క్రికెట్ పోటీల ప్రారంభం



కొండపాక మే10(వుదయం ప్రతినిధి): కొండపాక మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో శనివారం రోజు క్రికెట్ ఆటల పోటీలను ప్రారంభించారు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రవీందర్ నగర్ తాజా మాజీ సర్పంచ్ వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూరుగుల సురేందర్ రావు, ఆరుట్ల సంపత్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని అన్ని గ్రామాల యువతీ యువకులలు ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోని క్రీడల్లో రాణిస్తూ దుమపానం, మద్యపానం, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా , ఆన్లైన్ గేమ్ లు, బెట్టింగ్ లకు దూరం ఉండాలంటూ మొబైల్ ఫోన్ ను ఎక్కువగా వాడుతూ సమయం వృధా చేసుకోకుండా చదువులతో పాటు క్రీడల్లో ప్రవీణ్యం పొందితే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుంది అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఫిజికల్ ఫిట్నెస్ కలుగడమే కాకుండా ఆర్మీ లో ఉద్యోగాలు పొంది దేశ రక్షణలో సేవలందించే మహోత్తరభాగ్యంకలుగుతుందన్నారు. యుక్త వయస్సులో చెడు అలవాట్లకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకుని తల్లీ తండ్రులకు శోకం మిగిల్చకుండా ప్రయోజకులు గా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు దొమ్మాట మహేష్,రజినీకాంత్, ఎర్రబోయిన నరేష్, సతీష్, లోకేష్ పటేల్, వివిధ గ్రామాల క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# జన నాయకుడు



బాల్కొండ మే 10.(వుదయం-ప్రతినిధి) భీమ్ గల్ మండలం పురాణీపేట్ గ్రామానికి చెందిన బడుగు బలహీనవర్గాల యువ నాయకుడు, ఆపద వచ్చిన వెంటనే స్పందించి తగిన న్యాయం చేసే మంచి మనసున్న జన నాయకుడు లిదైడి సురేష్లి. ఫార్మసీ ఉన్నత విద్య అభ్యసించాడు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అందరితో కలుపుకొని పోయే స్నేహ స్వభావం కలిగిన వ్యక్తి. సామాజిక బాధ్యత గుర్తెరిగి మీడియా ప్రతినిధిగా సమాజంలో అందరితో సోదరా భావంతో ఉంటూ సన్నిహితంగా కలుపుగోలుతనంతో జన సమేతంగా ఉంటూ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా మీడియా పరంగా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయటంలో ముందంజలో నిలుస్తాడు. ఇంతకుముందు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్ శివన్నోళ్ల శివకుమార్,మల్లెల గణేష్ నేతృత్వంలో కలిసి పనిచేశాడు. స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపిటిసి, జడ్పీటిసి మరియు సర్పంచ్ అభ్యర్థులు గెలవడానికి ప్రచారంలో ముందుండి గెలిపించాడు. ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా అందించిన పథకాలు విద్యార్థులకు, నిరుపేదలకు, యువకులకు నిరుద్యోగులకు తన వంతుగా సహాయం అందే విధంగా కృషి చేశాడు. పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్షల అట్టలు మరియు ఉచిత బియ్యం పంపిణీ తన సొంత ఖర్చులతో వితరణ చేశాడు. కరోనా మహమ్మరి సంభవించినప్పుడు 2020–2021 సునీల్ యువసేన భీమ్ గల్ మండలం ఇంఛార్జి గా కొనసాగి అన్ని గ్రామాల్లో క్వారంటైన్ ఉన్న ఇళ్లల్లో కరోనా పాజిటివ్ ఉన్న ప్రతి వ్యక్తి ఇంటికి 14 రోజులకు సరిపడే నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసి అందరికీ ధైర్యం చెబుతూ చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ సమావేశాలకు తు.చ తప్పకుండా పాల్గొంటూ, కార్యకర్తలకు ప్రేరణ కలిగిస్తూ సభలు, సమావేశాలు నిర్వహించుటకు అలుపెరుగని కృషి చేశాడు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ, సొంత ఇంటి బియ్యం సైతం అందించి ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న వితరణశీలి. ఏ పదవి లేకుండా ఏమీ ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేసిన దైడి సురేష్ ను పార్టీ గుర్తించి భీమ్ గల్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుందని మండలంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు కూడా అనుకుంటున్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**





అశ్వారావుపేట, మే10(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు శంకుస్థాపనలు చేయడం జరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గంలోని పార్కులగండిలో రూ. 2.24 కోట్లతో , అచ్యుతాపురంలో రూ. 3.10కోట్లతో, తిరుమలకుంటలో రూ. 3.15కోట్లతో, కావడిగుండ్లలో రూ. 2.24కోట్లతో, అశ్వారావుపేట పట్టణంలో రూ. 2.53కోట్లతో నూతనంగా చేపట్టబోయే 33/11 కెవి సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా, రూ. 24.46 కోట్ల అంచనా వ్యయంతో 33 కెవి ఫీడర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు నూతన సబ్‌స్టేషన్‌ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సదుపాయం లభించనుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిల్లా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# 20వ తేదీ సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**



దమ్మపేట,మే10(వుదయం ప్రతినిధి): అసంఘటిత రంగ కార్మికులైన హమాలీలకు ఉన్న కొద్దిపాటి కార్మిక చట్టాలలోని ఒకటైన బేరసారాలు ఆడే హక్కు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్లు వల్ల రద్దు అవుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. ఈనెల 20వ తేదీన సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని శనివారం హమాలీలు అడ్డా,పెట్రోల్ బంకులు ,రైస్ మిల్లులు, ఆటో అడ్డాలలో విస్తృత కరపత్ర ప్రచారం సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఇప్పుడున్న కార్మిక చట్టాలు కార్మికులకు అనుకూలంగా పూర్తిగా లేవని అదే సందర్భంలో పరిశ్రమ అధిపతులకు పెట్టుబడు దార్లకు వ్యతిరేకంగా అసలు లేవని అన్నారు. కార్మిక చట్టాలలోని ఉన్న కొద్దిపాటి సదుపాయాలను కూడా ఉపయోగపెట్టుకొనివ్వకుండా పరిశ్రమ అదిపతులకు కార్మికులను బలి పశువులను చేయడానికి లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు. లేబర్ కోడును రద్దు చేయాలని ,కనీస వేతనం రూ 260000 అమలు చేయాలని పెంచెను 9000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొప్పుల శ్రీను, సూరి, పోలరావు,
మురహరి రఘు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా వెంకట్రాంరెడ్డి



నారాయణపేట టౌన్ మే10(వుదయం ప్రతినిధి) తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా కోయిలకొండ వెంకట్రాంరెడ్డి ని ఎంపిక చేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని మీసేవ నిర్వాహకులు జిల్లా కేంద్రంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బైరాశంకర్, ప్రధాన కార్యదర్శి మమ్మద్ మోహిద్ హాజరైయ్యారు. తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కోయిలకొండ వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా కంరోద్దీన్,శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్రాన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా కరుణానిధి,బి.రవి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సహకారంతో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మీసేవ నిర్వాహకులకు అందుబాటులో ఉండి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ముందుటనన్నారు. మీసేవ నిర్వాహకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాధ్యతతోనడుచుకుంటానన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ,రూరల్, మండల కమిటీలు



మధిర మే10(వుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన మధిర నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర టౌన్ బాధ్యులు మల్లాది హనుమంతరావు, మధిర రూరల్ మండలం బాధ్యులు మార్నిడు పుల్లారావు, సమక్షంలో వార్డు కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో కడపలో జరగబోయే మహానాడు నాటికి జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తిచేసుకుని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ బాధ్యులు వేమూరు సునీల్, పట్టణ ముఖ్యులు చెరుకూరి కృష్ణారావు, వంగాల రామకోటి,గద్దం రమేష్, చావాశివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరావు, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, అంగడాల పార్వతి, స్వాతి, గద్దల ప్రకాష్ రావు, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, జమ్ముల కోటేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో మల్లు భట్టి విక్రమార్క, నందిని వివాహ వార్షికోత్సవ వేడుకలు



మధిర మే 10 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కమల్లు నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించారు. మల్లు భట్టి విక్రమార్కకి నందిని విక్రమార్కకి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి, బాహటం వనజ, పట్టణ కాంగ్రెస్ నాయకులు బిట్రా ఉద్దండయ్య, మోదుగు బాబు, బండారు నరసింహారావు, కోట నాగరాజు, మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్, గౌసుద్దీన్, మాగం ప్రసాద్ ఎర్రగుంట రమేష్, దోర్నాల సునీల్, జమీల్ పాషా, ఎండి రహీం కర్నాటి శ్రీను, ఓబుల్ లక్ష్మారెడ్డి, దూదేకుల జానీ, బాహటం శ్రీనివాసరాజు, మొదలగు వారు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడుదాం

**: రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య**



మధిర మే 10 (వుదయం ప్రతినిధి)రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు రైతులను సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య పిలుపు నిచ్చారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లగడపాటి అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పాసు పుస్తకాలు కలిగిన రైతుల కు ప్రభుత్వ పథకాలు మంజూరు చేసినట్లు కౌ లు రైతులకు పథకాలు మంజూరు చేయాలని ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. భూభారతి చట్టంలో పట్టాదారు కాలంతోపాటు అనుభవం దారు కాలం పునరుద్ధరణ చేయాలని అన్నారు. మండలంలో అన్సైడ్ భూములు ఇతర భూములు సాగు చేస్తున్న సన్న చిన్న కారు రైతులకు పట్టా దారుపాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు భూదార్ కార్డులు అందించాలని అన్నారు. నాగార్జునసాగర్ జలాలను మూడవ జోన్ నుండి రెండవ జోనుగా మార్చాలని కట్లేరు ప్రాజెక్టును స్థిరీకరించి సాగునీరు నిలుపుదల కోసం ప్రాజెక్టులో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని అన్నారు. రుణమాఫీ,రైతు భరోసా, సాగునీరు గిట్టుబాటు ధరల కొసం రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మే 19 వ తారీఖున మండల కేంద్రంలో మండల స్థాయి రైతు సదస్సు నిర్వహించబడుతుందని తెలిపారు. రైతాంగ సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి సదస్సు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. రేమిడిచర్ల గ్రామంలో రైతు సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కొండేపాటి శివయ్య, లగడపాటి అప్పారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు,

కొండేపాటి గురవయ్య,చిన్న, నరసింహారావు,రమేష్, దుర్గారావు,శ్రీను, నాగేశ్వరరావు,రమేష్, రామారావు తదితరుల పాల్గొన్నారు.

# భక్తితో శనిత్రయోదశి పూజలు



నారాయణపేట టౌన్ మే10(వుదయం ప్రతినిధి) పట్టణం లోని శనిశ్వర స్వామి దేవాలయం శని త్రయోదశి సందర్భంగా భక్తులతో కిక్కిరిసి పోయింది. స్వామి వారికి నల్ల వస్త్రాలు సమర్పించి తైలాభిషేకం పుష్పా లంకరణ ప్రత్యేక పూజలతోపాటు మహమంగళ హారతి సర్వదర్శనం తీర్థప్రసాద వితర్ణ నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# మాతృత్వం పట్ల గౌరవానికి ప్రతీకగా 'ఒయాసిస్ జనని యాత్ర' ను ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

## సంతాన సాఫల్యతపై అవగాహనను, నిపుణుల సంరక్షనను హన్మకొండకు తీసుకువస్తోంది

వరంగల్, మే 10, 2025: భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది. అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 30 రోజుల పాటు 30 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క సైంటిఫిక్ హెడ్ మరియు క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం, ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క రీజినల్ మెడికల్ హెడ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్య రావు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. తెలంగాణలో సంతానోత్పత్తి రేట్లు 1.5కి తగ్గడంతో – 2.1 భర్తీ పరిమితి కంటే చాలా తక్కువగా – వంధ్యత్వం పెరుగుతున్నప్పటికీ తరచుగా విస్మరించబడే ప్రజారోగ్య సమస్యగా మారింది. చాలా కుటుంబాలకు, సంతానోత్పత్తి చికిత్సను పొందడం అంటే సుదూర నగరాలకు ప్రయాణించడం, ఈ ప్రయాణం ఆర్థిక ఒత్తిడిని మాత్రమే కాకుండా భావోద్వేగ మరియు రవాణా సవాళ్లను కూడా తెస్తుంది, ముఖ్యంగా చికిత్స చాలా నెలలుగా కొనసాగినప్పుడు. ఇంటికి దగ్గరగా అందుబాటులో ఉన్న, అధిక-నాణ్యత సంతానోత్పత్తి సంరక్షణ యొక్క అత్యవసర అవసరాన్ని ఇది హైలైట్ చేస్తుంది. దీనికి స్పందనగా, 'ఒయాసిస్ జనని యాత్ర' అనేది ప్రజల్లో తరచూ నిర్లక్ష్యం చేయబడే సంతానలేమి కారణాలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా రూపుదిద్దుకున్న అవగాహన కార్యక్రమం, జీవనశైలి మార్పులు చేసుకోవాల్సిన తక్షణావసరంపై ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచనుంది. ఈ యాత్ర అనుభవం కలిగిన సంతాన సాఫల్య నిపుణులతో ఉచిత సంప్రదింపులతో పాటు మహిళలకు ఉచిత ఏఎంహెచ్, హీమోగ్లోబిన్ టెస్టులను మరియు పురుషులకు ఉచిత వీర్య విశ్లేషణలు అందించనుంది- సురక్షిత, పరిశుభ్రమైన శాంపుల్ కలెక్షన్ జోన్లను సంస్థ ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సంతానలేమిపై ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించనుంది. వయస్సు, ఒత్తిడి, ఆహారం, నిద్ర, పర్యావరణ విషతుల్యాలు, పిల్లలు పుట్టడంలో జాప్యం వంటి అంశాలపై అవగాహన పెంచనుంది. పురుషులలో వంధ్యత్వ సమస్యలు గణనీయంగా పెరగడం ఆందోళన కలిగించే అంశాలలో ఒకటి. ఆధునిక కాలపు ఒత్తిళ్లు, జీవనశైలి, పోషకాలు సరిగా తీసుకోకపోవడం, కాలుష్యాలకు గురి కావడం, డిజిటల్ ఉపకరణాలను పరిమితికి మించి ఉపయోగించడం లాంటివన్నీ దీనికి కారణాలుగా నిలుస్తున్నాయి.

సంతానలేమి కేసుల్లో మగవారి అంశాలే 40-50% దాకా ఉంటున్నప్పటికీ, దాన్ని మాత్రం ప్రజలు చాలా తక్కువగానే అర్థం చేసుకున్నారు. సమాజంలో ఉన్న అపోహలు, అవగాహన లోపం కారణంగా ఈ అంశాన్ని విస్మరిస్తున్నారు.

సైన్స్ ఆధారిత సమాచారాన్ని నేరుగా ప్రజలకు అందించడం ద్వారా ఒయాసిస్ జనని యాత్ర ప్రజల్లో ఉన్న అపో హలను తొలగించనుంది. జీవనశైలి సంబంధిత సంతానరాహిత్యం పెరుగుతున్న నేపథ్యంలో స్త్రీ, పురుషులకు ఈ అంశంపై సాధికారత కల్పించనుంది. వారు తమ పునరుత్పత్తి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ముందుకు వచ్చేలా చేస్తుంది.

బహుముఖ కార్యాచరణ మరియు పటిష్ఠ రీతిలో ప్రభుత్వ సంస్థలతో కలసి పని చేయడం ద్వారా ఈ కార్యక్రమం సహానుభూతి, ఎవిడెన్స్ బేస్డ్ సంతాన సాఫల్య పరిష్కారాలు వరంగల్, హన్మకొండ వంటి ఈ తరహా సేవలు అంతగా అందని ప్రాంతాలకు చేరుకునేలా చేస్తుంది. ఈ ప్రాంతాల్లో సంతాన సాఫల్య చికిత్సకు యాక్సెస్ పొందడం, అవగాహన లాంటి వాటిలో ఎంతో అంతరం ఉంది. అత్యాధునిక మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ ను ప్రారంభించడంతో పాటుగా, ఈ కార్యక్రమం కింద వాకథాన్ కూడా జరిగింది. సంతానలేమి గురించి, అధునాతన, సైన్స్ సారథ్యంలోని సంతాన సాఫల్య చికిత్సలు, ప్రిజర్వేషన్ ఎంపి కలపై అవగాహన పెంచడం దీని లక్ష్యం. స్థానికంగా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. విద్యార్థులు, కుటుంబాలు, మహిళా గ్రూపుల సభ్యులు, ఆరోగ్య సంరక్షణ వృత్తినిపుణులు వీరిలో ఉన్నారు. .ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క సైంటిఫిక్ హెడ్ మరియు క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం మాట్లాడుతూ, "జీవనశైలి కారకాలు మరియు ఆలస్యమైన కుటుంబ నియంత్రణ కారణంగా సంతానోత్పత్తి సవాళ్లు యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. అనేక టైర్ 2 మరియు 3 పట్టణాలలో, పరిమిత అవగాహన మరియు ప్రత్యేక సంరక్షణకు ప్రాప్యత ఆలస్యంగా రోగ నిర్ధారణ మరియు చికిత్సకు దారితీస్తుంది. ఒయాసిస్ జనని యాత్ర ద్వారా, పునరుత్పత్తి శాస్త్రంలో తాజా పురోగతుల ద్వారా శక్తిని పొంది, నిపుణుల సంతానోత్పత్తి సంరక్షణ మరియు విద్యను నేరుగా పేద వర్గాలకు తీసుకురావడం ద్వారా మేము దీనిని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజనల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు మాట్లా డుతూ, "సంతానలేమి అనేది ఇకపై ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదు. పెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా. పీసీఓడీ, తల్లిదండ్రులు కావడంలో జాప్యం, ఒత్తిళ్లు వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్న సందర్భంలో సత్వర డయాగ్నసిస్ ఎంతో ముఖ్యం. అవగాహనను అందుబాటుతో మిళితం చేయడం ద్వారా, ఆయా వ్యక్తులు తమ పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోగలిగేలా సాధికారికతను అందిస్తున్నాం" అని అన్నారు.

ఈ కార్యక్రమం %ఔ+ూ% అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి మరియు విశిష్ట సభ్యులు డాక్టర్ అంజని దేవి, డాక్టర్ గ్లోరీ డేవిడ్, డాక్టర్ రమ్య, డాక్టర్ స్ఫూర్తిల గౌరవనీయమైన హాజరుతో విజయవంతంగా నిర్వహించబడింది, ఈ సందర్భానికి వారి సహకారం ఎంతో విలువైనది.

ఈ కార్యక్రమం అందరికీ అందుబాటులో ఉండడం, సైన్స్ ఆధారిత సంరక్షణపై ఒయాసిస్ ఫెర్టిలిటీ అంకిత భావాన్ని చాటిచెబుతుంది. మేం విస్తృతశ్రేణి సంతానలేమి సవాళ్లను సక్రమంగా నిర్వహించి, లక్షకు పైగా ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి కారణమయ్యాం. ఛాఫా-ఈవం వంటి వినూత్నతలను ఉపయోగించడం ద్వారా, సంక్లిష్ట కేసుల్లో సైతం మేం అధిక సక్సెస్ రేటును అందించగలుగుతున్నాం. మీరు ఇప్పుడు గానీ లేదా కొంతకాలం తరువాతైనా గానీ శిశువును పొందాలని భావిస్తుంటే, ఆలస్యం చేయవద్దు %-% సత్వర అవగాహన, ఆచరణ ముఖ్యం. ఒయాసిస్ ఫెర్టిలిటీ లో మీరు ఇన్ ద గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్ ఉంటారు, తల్లిదండ్రులు కావాలనే కలను నిజం చేసుకునేందుకు ఓ మార్గం పొందగలుగుతారు. జనని యాత్రలో చేరండి, ఇక్కడ ప్రతి ప్రయాణం కూడా ఒక ఆశతో మొదలవుతుంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ యువజన అధ్యక్షులు:వేముల నరేష్



అన్నపురెడ్డిపల్లి మే 10 :(వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తమ్ముడి వివాహ వేడుకలకు హాజరైన అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్, తోపాటు మండల మైనార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్, యువజన నాయకులు ఖాదర్ ,
లేళ్ల భరత్ కుమార్ యాదవ్ , పానుగంటి శ్రీనివాస్, వలదాసి సురేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది...

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్వకుంట్ల సుజిత్ రావు

మేట్ పల్లి మే 10 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం వేంపెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంజాన్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన ఏనుగు నారాయణరెడ్డి తల్లి మిట్టపల్లి శేఖర్ తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అనంతరం మెట్పల్లి పట్టణానికి చెందిన న్యాయవాది గోరు మంత్ర ప్రభాకర్ ఇటీవల మరణించక వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ పరామర్శలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



తో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ మాజీ జడ్పీటీసీ నానం రాజారెడ్డి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఫిషర్మన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు యండి జాఫర్ కల్లెడ గంగాధర్ పొన్నం భూమనందం గౌడ్ మామిడి రాజశేఖర్ రెడ్డి తోగిటి నాగరాజు బైండ్ల శ్రీకాంత్ వెంకటేష్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

## చట్టంపై అవగాహనకే పోస్టర్ల ప్రదర్శనలు...

సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల మే 10 (వుదయం ప్రతినిధి) వృద్ధుల సంరక్షణ చట్టంపై అన్ని వర్గాల్లో అవగాహన కల్పించేందుకు గోడ పోస్టర్లను కరపత్రాలను రూపొందించి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అతికించి ప్రదర్శిస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు శనివారం జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్ ల లోని పలు గ్రామాల్లో ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్ పల్లి కల్లూరు కథలాపూర్ మేడిపల్లి రాగోజి పెట్ పొరుమల్ల తిప్పన్నపేట్ తిమ్మాపూర్ ఒడ్డాడు రంగాపూర్ వెంకట్రావు పేట తదితర పంచాయితీ కార్యాలయాల్లో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గోడల పై వృద్ధుల రక్షణ చట్టం అవగాహన పోస్టర్లను అతికించి కరపత్రాలని పంచుతున్నామన్నారు సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు సూచనలతో జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తు వృద్ధురాలు సంరక్షణ పోస్టర్లని అతికిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల కార్యదర్శులు మాజీ సర్పంచ్ లు సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు కౌన్సిలింగ్ ప్రతినిధులు పిసి హన్మంత్ రెడ్డి దిండిగాల విఠల్ ఎండి యాకూబ్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి జగిత్యాల అధ్యక్షులు బి రాజేశ్వర్ నాయకులు ఇంద్రయ్య వెల్ముల ప్రభాకర్ రావు స్వామి రాజ్ మోహన్ లక్ష్మీ నారాయణ సౌడాల కమలాకర్ వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ,




అనుపురెడ్డిపల్లి మే 10 :(వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో గల ఎర్రగుంట గ్రామంలో ఎర్రగుంట పాఠశాల నుండి ఎర్రగుంట సెంటర్ వరకు ర్యాలీ , మాక్ డ్రిల్ లో భారత్ స్కౌట్స్ %ఎ% గైడ్స్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జెండాలు పట్టుకొని, సైన్యానికి సంఘీభావంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా మన భారత సైన్యానికి ఎర్రగుంట గ్రామ ప్రజల తమ మద్దతును తెలియజేశారు. సీనియర్ గైడ్ కెప్టెన్, లీడర్ ట్రైనర్, కమీషనర్ భారత మాత యుద్ధం, లేదా ఏదైనా ప్రమాదం సంభవించినపుడు ఎలా ప్రథమ చికిత్స చేయాలో వివరించారు. యుద్ధ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు వహించాలో ప్రధానోపాధ్యాయులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కౌట్ కమీషనర్ ఉండేటి ఆనంద కుమార్ తెలియజేశారు. ఎర్రగుంట ప్రధాన సెంటర్లో సైన్యం లో అశువులు బాసిన సైనికులకు, ఇటీవల మరణించిన జవాన్ మురళి నాయక్ కు నివాళులు అర్పిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వేముల రమణ, వేముల నరేష్, కృష్ణ, దస్తగిరి, ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, గంగాధర్, బాబు రావు, మీరా సాహెబ్, రాజ్య లక్ష్మీ, ఫిజికల్ డైరెక్టర్ జయరాం, గైడ్ కెప్టెన్ శాంత కుమారి, స్కౌట్ మాస్టర్ వెంకటేశ్వర రావు, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు...

## భారత్ ఆర్మీ క్షేమం కోరి దుంపేట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు...

కోరుట్ల మే 10 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భారత ఆర్మీ క్షేమం కోరి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ లో మాట్లాడుతూ భారత ఆర్మీ క్షేమార్థమై దుంపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు మన దయాతి



దేశమైన పాకిస్తాన్ అఖండ భారతం నుండి పాకిస్థాన్ గా ఏర్పడిన సమయం నుండి ఉగ్రవాదం అనే భూతాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తూ సమయం దొరికినప్పుడల్లా భారతదేశంపై ఉగ్రవాదాన్ని ఉసిగొలుపుతూనే ఉంది అలాంటి ఉగ్రవాదాన్ని సమూలంగా భూస్థాపితం చేయడానికి భారత ఆర్మీకి దేవుడు ఆయురారోగ్యాలు అలాగే ప్రత్యర్థిని ఎదుర్కొనేటకు కావలసిన మనోధైర్యాన్ని అందించి భారతదేశాన్ని విజయపథంలో నిలపాలని ఎవరైతే యుద్ధంలో అమరులైనారో అట్టి కుటుంబాలకు ఆ భగవంతుడు ఓదార్పు కలిగించారని ఈ సందర్భంగా ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ అంగ మహేష్ ఎండి మోయినోద్దీన్ తీగల రాజారెడ్డి ఆకుల పెద్దగంగారెడ్డి శ్రీరాముల రవి తీగల నరేష్ రెడ్డి శృంగారపు రమేష్ తునికి ప్రేమ్ కుమార్ తీగల సంజయ్ అశ్వంత్ తునికి రుత్విక్ తోట సిద్దు శ్రీరాముల ఈశ్వర్ తలారి మోహన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జవాజి చౌదరి భూపాలి సాయాబు భూపాల రాజ గంగారం మొయినోద్దీన్ మండల గ్రామస్థాయి వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అగ్నిపథ్ ద్వారా ఇండియన్ ఆర్మీ కి ఎంపికైన మనోహర్

భోగ శ్రావణి మర్యాదపూర్వకంగా కలిసిన మనోహర్



జగిత్యాల మే 10 (వుదయం ప్రతినిధి) అగ్నిపథ్ ద్వారా ఇండియన్ ఆర్మీ కి ఎంపికైన హబ్సీపూర్ గ్రామానికి చెందిన రామడుగు మనోహర్ ని శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలవగా ఆయనను శాలువాతో సన్మానించి అభినందించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్

## మెట్పల్లి ప్రెస్ క్లబ్ కోశాధికారి మక్సూద్ జన్మదిన వేడుకలు..



మేట్ పల్లి మే 10 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కోశాధికారి మక్సుద్ జన్మదిన వేడుకల్లో పట్టణంలో నిర్వహించారు పుట్టినరోజు సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ సెక్రటరీ మొహమ్మద్ అజీమ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా సహాయ కార్యదర్శి పింజరి విజయ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పానిగంటి మహేందర్ కుర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల పరిశీలన...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల మే 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 14 13వ వార్డులలో 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో దాదాపు ఒక కోటి 55 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 14 13వ వార్డులలో 40 లక్షలతో చేపట్టిన పనులను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతుందని విద్యానగర్ పోచమ్మ వాడ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల ఆవరణలో నీటి ట్యాంక్ మంజూరు చేయటం జరిగిందని స్థల పరిశీలన కూడా చేయటం జరిగిందన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ కమాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం
నాయకులు అడువల లక్ష్మణ్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ ఏఈ శరన్ పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్

జగిత్యాల మే 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి నూతనంగా నియామకమైన బద్రు నాయక్



# ఎస్సీ వర్గీకరణ శాసనసభలో చట్టం చేయడంలో మంత్రి రాజనర్సింహ పాత్ర కీలకం

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



జగిత్యాల మే 10(వుదయం విలేఖరి):ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శాసనసభలో చట్టపరంగా శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉప కులాలకు అందే విధంగా చేయడంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారనీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శాసనసభలో చట్టపరంగా శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉప కులాలకు అందే విధంగా చేయడంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారనీ,గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు మరియు ఉపకులాలకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ,ప్రస్తుతం మన దేశం పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుందని,ఈ క్లిష్ట సమయంలో మన భారత ఆర్మీకి సంపూర్ణ మద్దతు జిల్లా కాంగ్రెస్ పక్షాన ఉంటుందనీ,ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మెడికల్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాలకు సంబంధించిన సమస్యలపై ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



మేట్ పల్లి మే 10 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం రేగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్ ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అనంతరం మల్లాపూర్ మండలం వేంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నానం రాజారెడ్డి ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ కాంగ్రెస్ సేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ మండల ఫిషర్మెన్ అధ్యక్షులు రొడ్డ రాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు ఎండి జాఫర్ కల్లెడ గంగాధర్ పొన్నం భూమానందం గౌడ్ మామిడి రాజశేఖర్ రెడ్డి తోగిటి నాగరాజు బైండ్ల శ్రీకాంత్ వెంకటేష్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

# భారత జవాన్ కి సింధూరం దిద్దిన బిజెపి నాయకులు



బెల్లంపల్లి, మే10 (వుదయం ప్రతినిధి) జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భారత జవాన్ గా విధులు నిర్వహిస్తున్న తాండూర్ మండల నివాసి పుప్పాల లక్ష్మణ్ ఇటీవల సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చి మరల అత్యవసర పరిస్థితుల్లో భారత ఆర్మీ పిలుపుమేరకు విధుల్లో చేరడానికి జమ్మూ కాశ్మీర్ వెళుతున్న సైనికుడిని సింధూరం దిద్ది పూలమాల,శాలువాతో వారి నివాసం వద్ద బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.పాకిస్తాన్ ఉగ్రమూకల అంతం కొరకు భారత ఆర్మీ నిరంతరంగా కృషి చేస్తుందని జవాన్ ల పాత్ర కీలకమని అన్నారు.భారత ఆర్మీకి దేశ పౌరులంతా కూడా అండగా నిలబడాలని కోరారు భారత ఆర్మీ జవాన్ ల కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తుకారం మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పుప్పాల మోహన్, మురళి,శోభన్,బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమకు ప్రతిరూపం మాతృ దినోత్సవం





జన్నారం, మే 10(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రానికి చెందిన పోతు విజయ శంకర్ తన మానసిక వికలాంగురాలైన బిడ్డకు 25 సంవత్సరాలుగా సేవ చేస్తూ మాతృ ప్రేమను చాటుకుంటున్నారు.మే 11న మాతృ దినోత్సవం సందర్భంగా ఆమెను వుదయం పలకరించింది. కరోనా సమయంలో తన భర్త శంకర్, తండ్రి రాజన్న మృతి చెందారని, ప్రభుత్వం నుండి తనకు సహాయం అందలేదన్నారు.మోకాళ్ల నొప్పులతో బాధపడే తాను మానసిక వికలాంగురాలైన బిడ్డకు సేవ చేస్తున్నానని తెలిపారు.తన బిడ్డకు వచ్చే పెన్షన్ తోనే తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని,మరేతర ఆదాయ మార్గం లేదని ఆమె స్పష్టం చేశారు.కన్న బిడ్డకు సేవ చేస్తూ మాతృ ప్రేమను చాటుకుంటున్న పోతు విజయశంకర్ కు ప్రభుత్వం సహాయం అందించాలని స్థానిక ప్రజలు కోరారు.

# పేద ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు...

**జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాలను కొనసాగిస్తాం...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు**





కోరుట్ల మే 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు లు విచ్చేసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రతి ఏటా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు రత్నాకర్ రావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు ఇందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శేఖర్ రావు లతో కలిసి ప్రారంభించారు అనంతరం జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్ రావు అని స్వర్గీయ రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడుతూ నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కోర్టుల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం

మక్తల్, మే10(వుదయం ప్రతినిధి): సైనికుల సాహసం వల్లనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, సమన్వయకర్త నర్సింగప్ప అన్నారు. ఊట్కూరు మండలం పెద్దపొర్ల గ్రామ యువకుడు అనిల్ అగ్నివీర్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యువకుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సైన్యంలో చేరాలనే ఆలోచన ఎంతో గొప్పదని, యువకుడు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యువత దేశ సేవకు ఆర్మీలో చేరాలన్నారు.
గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి....

**మృతుని కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం...**

**జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం హుస్నాబాద్ గ్రామానికి చెందిన ససుగుల తిరుపతి ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50వేల చెక్కును నాలుగు లక్షల 50 వేల రూపాయల బాండ్లను బాధిత కుటుంబ సభ్యులకు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపరిహార చెక్కు కుటుంబానికి కొంత ఆర్థికంగా అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరంతర విద్యుత్ సరఫరా అవుతుందని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగంగా ఉందన్నారు జగిత్యాల పట్టణంలో 60 లక్షలతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశామని అభివృద్ధి సంక్షేమంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పల్ల రామచంద్రరావు ఎడి ఈ జవహర్ నాయక్ నాయకులు వెంకట్రాజం సాగర్ రావు సొల్లు సురేందర్ శ్రీనివాస్ రెడ్డి సుషిన్ అంజన్న అంజిరెడ్డి టిఆర్వికేఎస్ డివిజన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి వేడుకలు





మేట్ పల్లి మే 10 (వుదయం విలేఖరి) మాజీమంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా శనివారం మెట్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి శేఖర్ రావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో పని చేస్తున్న వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు ప్రజానాయకుడని పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని పేదలకు అండగా ఉండాలని నిరంతరం తాపత్రయపడే గొప్ప నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు అని కొనియాడారు కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహనీయులు జువ్వాడి రత్నాకర్ రావు అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉందని రత్నాకర్ రావు ఆశయ సాధనకు కృషి చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి శేఖర్ రావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను సన్మానించిన రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్



జన్నారం, మే 10(వుదయం విలేకరి) పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల,, లు మరోసారి విజయకేతనం ఎగురవేశాయి.రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల లో చదువుతున్న మల్యాల శైనిత 600 మార్కులకు గాను 577 మార్కులు సాధించి మండలంలోనే 2వ స్థానం సాధించగా టి .సిరివెన్నెల (563), బి.గంగోత్రి (559), ఏ.అభిరామ్ (557), ఎన్.సహస్ర (555), డి.మానస (551) మార్కులు సాధిస్తూ మొత్తం 29 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించారు. రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం నేహ తమన్నా బైపిసి లో 1000 మార్కులకు గాను 978, ఎంపీసీ లో నీరటి సుజన్య 970 మార్కులు, రంగు స్పందన బైపీసీ (970), సుహాన మహెక్ బైపిసి (950), ఆదిభ ఖాణం (949), కె.ప్రమోద్ ఎంపీసీ (943) అలాగే వంద శాతం రిజల్ట్ ని సొంతం చేసుకుంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో మోవారి ఆకాష్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి స్టేట్ 8వ ర్యాంకు, ఏం.వైష్ణవి బైపిసి లో 440 మార్కులను గాను 422, ఏ.శైలేశ్వరి సీఈసీ లో 500 మార్కులను గాను 472 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ముందు ముందు రోజుల్లో ఇంకా బాగా చదువుతూ కన్న తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని,ఉన్న ఊరికి కూడా పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం విద్యార్థులకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లక్ష్మణ్, పాఠశాల ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్,డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అబలకు అత్యవసరంగా రక్తదానం...

**మానవత్వాన్ని చాటుకున్న మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్**




కోరుట్ల మే 9 (వుదయం ప్రతినిధి) ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టిన జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను వైద్యులు ఉద్యోగులు రోగి బంధువులు మిత్రులు అభినందించారు వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేనే ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించకుండా అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తం అవసరమని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ విద్యుత్ ఉద్యోగులు రోగి బంధువులు స్నేహితులు అభినందించారు

# దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్ కు జోహార్లు.

**ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్**
**కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పరకాల.**



పరకాల మే 10 (వుదయం ప్రతినిధి): దేశ రక్షణలో సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం,గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ వీర సైనికుడు అమరుడై ప్రాణాలను అర్పించారని పరకాల నియోజకవర్గ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే లిఆముదాలపెల్లి మల్లేశం గౌడ్లి ఆవేదన వ్యక్తం చేశారు.. సందర్భంగా లిమల్లేశం గౌడ్లి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తెలుగు ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు అని అన్నారు.భారత ఆర్మీ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని వేడుకుంటున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేము ఈ సేవలు తెలుగువారికే గర్వకారణం యుద్ధభూమిలో ఒరిగిన మురళీనాయక్ ,రక్తం..భరతమాత నుదిటన అద్దిన కస్తూరి తిలకం భరతమాత ఒడిలో యుద్ధం చేస్తూ ఒరిగిన మన తెలుగు వీర సైనికుడికి జోహార్లు అంటూ మల్లేశం గౌడ్ తెలియజేశారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు..... ఎస్ పీ కే నరసింహ

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా మైన డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

కోదాడ సూర్యాపేట మే 10(వుదయం) సూర్యాపేట జిల్లా పోలీసులు మే 5వ తేదీ నుండి వారం రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సూర్యాపేట జిల్లావ్యాప్తంగా 239 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. వాహనాలు నడుపుతున్న మైనర్ బాలుర తల్లిదండ్రులను పిలిపించి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో వాహన చట్టాలు రోడ్డు భద్రత ప్రభుత్వంలోకి తెచ్చిన కొత్త నిబంధనలు జరిమానాలు శిక్షలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ పోలీస్ శాఖ రోడ్డు భద్రత నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని ప్రతిరోజు వాహన తనిఖీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నమని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 239 మైనర్లు నడుపుతున్న వాహానాలను గుర్తించి సీట్ చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి పార్థసారథి పట్టణ సీఐ వీర రాఘవులు రూరల్ సీఐ రాజశేఖర్ ఎస్ఐలు ఆంజనేయులు బాలు నాయక్ సాయిరాం ఏడుకొండలు ప్రవీణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఖాదర్ బాబా జన్మదిన వేడుకలు..

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా 43వ, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. సంధ్యకాలం నుండి సోషల్ మీడియా ద్వారా, ఖాదర్ బాబా, అబిమానులు స్నేహితులు బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. జర్నలిస్టు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, ఖాదర్ బాబా, నివాసంలో, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఖాదర్ బాబా మాట్లాడుతూ,నా పుట్టినరోజు సందర్భంగా, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు..మీ ప్రేమ, అబిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి నాని, కొత్త యాకయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, విజయ్, ప్రకాష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు



# పెద్దవంగర హాస్టల్ నూతన వార్డెన్ గా అనపురం లింగన్న

పెద్దవంగర, మే 10 (వుదయం ప్రతినిధి): పెద్దవంగర బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా మండల కేంద్రానికి చెందిన అనపురం లింగన్న గౌడ్ నియమితులయ్యారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహమూర్తి చేతుల మీదుగా శుక్రవారం ఆయన నియామకం పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం, విద్యాబుద్దులు నేర్చుకున్న గ్రామంలోనే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా తొలి పోస్టింగ్ తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచడానికి, వారికి ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. కాగా గ్రామానికి చెందిన లింగన్న హాస్టల్ వార్డెన్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

అశ్వరావుపేట,మే10(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఫలాలను ప్రతి పేదవాడికి అందేలా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో సుమారు 37.64 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33 కె.వి, విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపన అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి ,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ టిడిఏ పి ఓ రాహుల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు కమలాపురం సబ్ మరియు అంకంపాలెం లో






130 కె వి సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తే అశ్వరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలం కూడా ఉన్నదని అధికారులు వివరించారు దానికి గాను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించి వెంటనే సబ్ స్టేషన్ల ఏర్పాటు మరియు అశ్వరావుపేట నియోజకవర్గం లో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎండీని ఆదేశించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గిరిజనులు అధికంగా నివసించే ఈ అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దానిని అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి తీసుకు వెళ్ళగలిగితే ప్రభుత్వం విజయం సాధించినట్టే అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎటువంటి మొహమాటలు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడున్నర కోట్ల మంది ప్రజలకు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిందని వాళ్ల నమ్మకాన్ని వాళ్ళ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఉద్యోగస్తుల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆలోచనలో ఉందని, ఉద్యోగస్తుల సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అధికారుల భాగస్వామ్యంతోనే పాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు అందించ లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుంది కాబట్టి బలమైన ప్రజాస్వామ్య రాష్ట్రంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా దేశంలోనే రైజింగ్ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ మోడల్ గా ఈరోజు దేశం మన వైపు చూస్తున్న క్రమంలో ప్రభుత్వంతో పాటు అధికారుల కు కూడా విజయాలలో భాగస్వామ్యం ఉంటుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయింది కానీ ఇంకా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం యొక్క ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదని, రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనను సామాన్య ప్రజలకు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేయడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ సంబంధించి ఏవైతే గతంలో డ్యామేజ్ అయిన ట్యాంకులు మరియు నూతనంగా మంజూరైన పనులు ఈ సీజన్లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో గిరిజన ప్రాంతంలో వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు ఐటిడిఏ మూడు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సన్న బియ్యం పథకం అమలులో భాగంగా అర్హులైన వాళ్లకి ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఇంకా మిగిలిన వారిని కూడా గుర్తించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం లో భాగంగా నియోజకవర్గానికి 4500 మందికి ఒక్కొక్కరికి 5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మరియు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తారని, ప్రభుత్వ ఆలోచనలను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లే ప్రధానమైన పాత్ర అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగస్తులపైనే ఉందని మంత్రి తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధికారులు స్థానిక శాసనసభ్యుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మద్ది రాంచందర్ కు ఘన నివాళులు





కాసిపేట మే 10 (వుదయం విలేకరి)కాసిపేట మండలంలోని దేవాపూర్ నాయకపుగూడా లో, ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం వ్యవస్థాపకులు కీర్తి శే:మద్ది రాంచందర్ 25 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా ఆదివాసీల సంప్రదాయం ప్రకారంగా జెండా ఆవిష్కరణ చేసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం చైతన్యం కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు మందమర్రి ఏజెన్సీ లో గ్రామ పంచాయితీ ఉండాలని మున్సిపాలిటీ ఎలాక్షన్ ను నిలిపివేసి ఆదివాసీ చట్టాలను అమలు చేయాలని పోరాడిన మహనీయుడు అని అతని పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు అయిన చేసిన సేవలను కొనియాడుతూ,నేటి యువతి యువకులు వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కొమ్ముల భాపన్న ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తట్ర భీమ్ రావ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బద్ది శ్రీనివాస్ కాసిపేట మండల అధ్యక్షులుమేగుగు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుబద్ది శ్రీనివాస్ మద్ది మడ అధ్యక్షులు రొడ్డ అనిల్ పెంద్రం ఇశ్రు,రాజిరెడ్డి కొడప ప్రేమ్ శాగర్ మాజీ సర్పంచ్ కొడప శ్యామ్ సుందర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# అమర వీర జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



ఖానాపూర్, మే 10(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఉట్నూర్ మండలం, యుద్ధం ఎప్పుడూ వచ్చిన దాన్ని 'ఢీ' కొట్టడానికి దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా యువత ముందు వరుసలో ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వేడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రముఖలతో వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, 2నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుద్ధమే వస్తే నేను సైతం తుపాకీ పట్టి రణరంగంలో ఉండి పోరాడుతానని స్పష్టం చేశారు. దేశం కోసం అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం వృధా పోదని అన్నారు. మురళి నాయక్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ రక్షణ కోసం పాటు పడాలన్నారు. యావత్ దేశం,తెలంగాణ రాష్ట్రం భారత సైనిక దళాలకు పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. మురళి నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ జవానులు డాకురే శత్రుఘన్, నరోటె వినాయక్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వెడ్మ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు,యువతి,యువకులు పాల్గొన్నారు.

# 14న ఐకెపి హమాలీల సమస్యలపై కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

## బొట్ల చక్రపాణి పిలుపు



కమలాపూర్, మే 10(వుదయం ప్రతినిధి) : ఐకెపి హమాలీలకు తాడికట్టు మామూలు ఇచ్చి రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా ఒక బస్తాకు 70 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో జిల్లాలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని హన్మకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. లిఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలోని ఐకెపి హమాలీలను కలిసి ధర్నా కరపత్రాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...... ఐకెపి లో పనిచేస్తున్న హమాలీలకు కనీస సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్నారు అలాగే వీరికి తాడుకట్టు మామూలు ఇవ్వడం లేదు. రైతుల నుండి బిల్లులు తీసుకోవాలని ప్రభుత్వం చెప్పడం ద్వారా రైతులకు హమాలీలకు అగ్రిమెంట్ల వద్ద గొడవలు జరుగుతున్నాయని ఆయన అన్నారు కావున రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే బస్తా కు 70 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం హమాలీలకు గుర్తింపు కార్డులు సంవత్సరానికి రెండు జతల బట్టలు ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు పైబడిన హమాలీలకు 9 వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి హమాలిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వం ను కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదుట జరిగే ధర్నాలో హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల నాయకులు తిరుపతి,సుదర్శన్, రవి, అనిల్ సుదర్శన్, విజేందర్, ఐలయ్య, రాజు, పోషాలు, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల అభివృద్ధి కి ఇందిరా సౌర గిరి జల వికాస పథకం,

**12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాల పోడు భూములకు పథకం వర్తింపు,**

**2.10 లక్షల చెంచు,గిరిజన రైతులకు మేలు,**

**మన్ననూర్ లో మే 18 తేదీన ముఖ్య మంత్రి చే పథకం ప్రారంభం,**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మే 10 (వుదయం ప్రతినిధి) శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఉద్యానవన శాఖ , భూగర్భ జల శాఖ,ఐటిడిఏ, డిటిడిఓ అధికారులతో, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించి చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. %=ాఖీ=% పట్టా ఉన్నపోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వలన గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని , ప్రభుత్వం అట్టి పొడుభూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో బోరు బావులను త్రవ్వించి,సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు. తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , అవగాడ్రో, నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని,డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్ పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ,డీఎఫ్ఓ రోహిత్ గోపిడి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు. మన్ననూరులో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మే 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు, అందుకు చర్యలను యుద్ధ ప్రాతిపదికన 24 గంటల పాటు సంబంధిత శాఖల బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలోనీ పోడు భూములను %ఙఖీూ% రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పోడు భూముల ను పరిశీలించారు. భూగర్భ శాఖ అధికారులు బోర్ వేయడానికి గల ప్రాంతాలను గుర్తించే పనులు చేపట్టగా కలెక్టర్ పరిశీలించారు. మాచారం లో ముఖ్య మంత్రి సభ నిర్వహించడానికి గల ప్రాంతాలను జిల్లా ఎస్పీ, డి ఎఫ్ ఓ లతో పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో అచ్చంపేట ఆర్ డి వో మాధవి, గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, మిషన్ భగీరథ డీఈ ఈ ఇంట్రా హేమలత అధికారి జాఫర్, ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ విడుదల.!

వరంగల్, మే 10(వుదయం జిల్లా ప్రతినిధి) : ఏఐటియుసి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లను విడుదల చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నడుస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని , నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ సోమవారం, మంగళవారం రోజున అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల చెయ్యాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వము తమ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానాలలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తెస్తుందని, వీటికి వ్యతిరేకంగా గతఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం అనగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగము అమలుకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగము కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ముప్పు వాటిల్లిందని,

కార్పొరేటర్ల ప్రభంజనాల కోసం 4 గు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారని రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఈ నేపథ్యంలో ఇందిరాపార్క్ హైదరాబాదులో మహాధర్నా 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని అన్ని వైద్య ఆరోగ్యశాఖలో రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




# శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిల,తైలా అభిషేక పూజలు....

## పరమశివునికి రుద్రాభిషేకలు,అర్చనపూజలు

## వద్దేమాన్ లో శనేశ్వర స్వామికి వైభవంగా శని త్రయోదశి ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్ మే 10(వుదయం ప్రతినిధి) శని త్రయోదశి పురస్కరించుకొని శనేశ్వర స్వామికి భక్తులచే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా వేడుకలు వైభవంగా జరిగాయి జిల్లాలోని బిజినెపల్లి మండల పరిధిలోని నంది వద్దేమాన్ గ్రామంలో శ్రీ విశ్వవాసు సంవత్సరం వైశాఖ మాసం శుక్ల శని త్రయోదశి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.





ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉ ంటున్నది అన్నారు.మీన రాశి నుండి మేష రాశి వరకు గల వారికి జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న సంచారంలో శని గ్రహదోష పరిహార నిమిత్తం శనీశ్వర స్వామికి శక్తి కొలది తిలతైల అభిషేక పూజలు,అష్టోత్తర పూజలు,స్వామివారిని దర్శించుకోవడం, ఆరాధించడం,నామం జపించడం విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి ఉన్నందున వద్దేమాన్ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించిన భక్తులందరికీ అల్పాహారంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న స్వీట్ తయారీ దారులు

కోదాడ టౌన్ మే10(వుదయం ప్రతినిధి): కల్తీ నూనెలతో పిండి వంటకాలు చేసి యదేచ్ఛగా షాపుల్లో అమ్ముతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. పట్టణానికి కూత వేటు దూరం లో ఉన్న ఓ స్వీట్ తయారీ కేంద్రం లో యదేచ్ఛగా కల్తీ నూనెలు వాడుతున్నారు.కానీ రంగు బాగా కనిపించటం తో వినియోగదారులు లొట్టలేసుకుని తిని అనారోగ్యాల పాలవుతున్నారు. ఓ స్వీట్ తయారీ దారుడు కనీసం ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నూనె,బెల్లం పాకం నిల్వ ఉంచి క్వాలిటీ లేని పల్లి పప్పుతో పల్లి పట్టీలు తయారు చేసి అమ్ముతున్నారు.డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నూనెలపై కనీసం మూతలు కూడా లేకపోవడం తో కోళ్ళు వ్యర్థాలను వదులుతున్నాయి, ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన నూనె దుర్గంధం వెదజల్లుతున్న మళ్ళీ అదే నూనె వాడి ఆహార పదార్థాలు తయారు చేసి పట్టణ పరిసర ప్రాంతాల షాపు లకు విక్రయిస్తున్నారు. ప్యాకింగ్ చేసిన తినుబండారాలపై కనీసం లైసెన్స్ నెంబర్, తయారీ ఎక్స్పైరీ తేదీ ఎన్ని కాలరీలు శక్తి ఉంటుందనే ప్రమాణాలు లేవు. అధికారులు స్పందించి ఆహార పదార్థాలను కల్తీ నూనెలతో తయారు చేస్తున్న ప్రాంతాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోలు ఇన్చార్జిల అశ్రద్ధతో రైతులు ఇబ్బందులు.

## ప్రభుత్వ నియమ నిబంధల మేరకు మ్యాచరు ఉన్న మిల్లర్లు దిగుమతుల వద్ద రైతులను ఇబ్బందులు. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం. పలువురు రైతుల ఆవేదన.



ఖానాపురం మే10(వుదయం ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ఇన్చార్జిల అశ్రద్ధ మిల్లుల వద్ద దిగుమతులలో మిల్లర్ల అవకతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్టు పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన గణపతి రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ధర్మరావుపేటకు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధన మేరకు రైతుల వద్ద సుమారు 875 బస్తాలు కొనుగోలు చేసి లారీలో లోడ్ చేసి వరి ధాన్యంతో నర్సంపేటలో సంబంధిత మిల్లుకు లారీ వెళ్లగా మిల్లు యాజమాని రైతులు కొనుగోలు ఇన్చార్జి అన్ని నిబంధనలు పాటించి లారీని పంపిన కూడా సంబంధిత మిల్లర్ కిరికిరి పెట్టడంతో అన్లోడ్ కాకుండా లారీ పక్కకు పెట్టి కొనుగోలు ఇన్చార్జితో రైతులతో బస్తాకు అదనంగా రెండు కిలోల తరుగు తీస్తేనే దిగుమతి చేస్తామని యజమానులు తెలిపినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు రైతులు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. ఇట్టి విషయమై సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి వివరణ కోరగా రైతుల వరి ధాన్యం లారీ మిల్లు వద్ద ఆగిన విషయం మా దృష్టికి రాలేదని తెలుపుతూ, సంబంధిత కొనుగోలు ఇన్చార్జిలతో మిల్లర్ తో మాట్లాడి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని తెలుపుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యమును ప్యాడి క్లీనర్ తో శుభ్రం చేసిన వరి ధాన్యముకు ఎలాంటి తరుగు లేకుండా బస్తాకు బస్తా వెయిట్ వేసి కాంటాలు వేయించుకోవాలని రైతులకు సివిల్ సప్లై డిఎం తెలిపారు.

# వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ మే 10 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైశాఖ మాసం శనివారం త్రయోదశి నాడు సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.ఈరోజు 28 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని, శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న, పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అనీ అన్నారు.ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేశారు అని మాజీ ధర్మకర్త గాడి సురేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో,అర్చకులు జయంత్,చక్రపాణి, ఆలయ సిబ్బంది పురుషోత్తం,ఆర్ శివకుమార్,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ అమ్మిన దుకాణ యజమానిపై కేసు నమోదు

లక్షెట్టిపేట, మే 10 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక గోదావరి రోడ్డుకు చెందిన కిరాణా దుకాణం యజమాని చింతల శ్రీనివాస్ పై కాలం చెల్లిన శీతల పానీయాలు, తినుబండారాలు అమ్ముతుండడంతో శనివారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 9వ తేదీన సామల సాయి కిరణ్ అనే వ్యక్తి శీతల పానీయాలు మజా కొనుగోలు చేసి ఇంటికి తీసుకువెళ్లి పిల్లలకు వచ్చాడు. అవి తాగిన పిల్లలు వాంతులు చేసుకున్నారు. అనుమానం వచ్చి మజా బాటిళ్లను పరిశీలించగా అవి గడువు తేదీ ముగిసి ఉన్నాయి. వెంటనే బాధితుడు దుకాణం యజమానిని నిలదీసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించి కాలం చెల్లిన శీతల పానీయాలను, తిను బండరాలను సేకరించి ల్యాబ్ పంపించి నిందితుడైన చింతల శ్రీనివాస్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 10,(వుదయం ప్రతినిధి),మాతృ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ప్రెసిడెంట్ సామ్రాజ్యలక్ష్మి (రాధా) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని దీప ప్రజ్వలనను చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందర్నీ కంటి కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే అమ్మకు పాదాభివందనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

లక్షెట్టిపేట, మే 10 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి గ్రామంలోని శ్రీ శివరామకృష్ణ ట్రేడర్స్ రైస్ మిల్లును సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం లోడును తక్షణమే దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు..ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్దిలీప్ కుమార్, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు





# ఘనంగా మద్ది రామచందర్ వర్ధంతి



నిర్మల్ జిల్లా మే10(వుదయం ప్రతినిధి): ఆదివాసి ఉద్యమానికి నిస్వార్ధంగా సమాజానికి సేవ చేసిన మహానేత ముద్దుబిడ్డ మద్ది రామచందర్ వర్ధంతి నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రవికుమార్ రామచందర్ జీవిత విశేషాలు ఆనందింపజేశాయని ప్రధాన కార్యదర్శి అనుకొండ సత్యనారాయణ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రామ్ చందర్ ఆదివాసుల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడని ఆయన చూపిన మహా మార్గంలోనే మనం నడవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దాసరి రమేష్, కస్తూరి భీమేశ్వర్ ,కాలశంకర్, చుంచు పోశెట్టి ,అర్జున్, లింగన్న, బాబయ్యలు తదితరులు పాల్గొని రామ్ చందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

# జవాన్ మురళి నాయక్ మరణం దేశ చరిత్రలో నిలుస్తుంది..

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి/డోర్నకల్ మండల ములకలపల్లి గ్రామంలోభారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దులో సాగుతున్న పోరులో ఆంధ్రప్రదేశ్ ,సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాన్ మురళి నాయక్ వీర మరణం పొందడంతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కోదాటి వెంకన్న, ములకలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండా తో, మురళి నాయక్,ఘన నివాళులర్పించారు.. మురళి నాయక్, అమర్ హై, అంటూ నినాదాలతో ములకలపల్లి గ్రామం మారుమోగింది..ఈ సందర్భంగా కోదాటి వెంకన్న... రాంప్రసాద్, మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు తృణప్రాయంగా వదిలేసిన జవాన్ మురళి నాయక్, త్యాగం మరువలేనిదని చెప్పారు..జవాన్ మురళి నాయక్, కుటుంబానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అండగా ఉంటారని తెలిపారు.. భారత్ పై పాకిస్తాన్ చేస్తున్న దాడులను ప్రధాని నరేంద్ర మోడీ, తిప్పికొడుతూ దేశ ప్రజలను జవాన్లు కంటికి రెప్పల కాపాడుతున్నారని తెలిపారు..దేశ ప్రజలు జవాన్లు కు అండగా నిలవాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# గట్టుప్పల్ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

మునుగోడు, మే10(వుదయం ప్రతినిధి): గట్టుప్పల్ మండలం తేరట్ పల్లి గ్రామంలో శ్రీముత్యాలమ్మతల్లి తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూమం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టుప్పల్ లో రూ.1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# రెండవసారి కాసిపేట మండల బిజెపి అధ్యక్షుడిగా సూరం సంపత్ కుమార్



కాసిపేట మే 10 (వుదయం విలేకరి) కాసిపేట మండల బీజేపీ అధ్యక్షుడు గా సూరం సంపత్ కుమార్ 2 వ సారి నియమింపబడ్డారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్ గౌడ్ లు నియామక పత్రాన్ని అందజేశారు . అనంతరం సంపత్ కుమార్ ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సూరం సంపత్ కుమార్ మండల అధ్యక్షుడి గా తన పై నమ్మకంతో రెండవసారి నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్,కు ,ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కమల్రాజు



మధిర మే 10 (వుదయం ప్రతినిధి) మధిర మండలం దెందుకూరు గ్రామంలో కందుకూరి నాగబాబు కుమార్తె ఓణీల వేడుక కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్మన్ మధిర బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మండల పట్టణ కార్యదర్శులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు, అమరనేని వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ అప్పారావు, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, చీదిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్లీడర్ ను సన్మానించిన ఎమ్మార్పీస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి

ఎండపల్లి, మే 10(వుదయం విలేఖరి): కరీంనగర్ కోర్టు లో ప్రభుత్వ ప్లీడర్ గా ఇటీవల నూతనంగా నియమితులైన జనగామ నరేష్ ను వెల్గటూర్ ఉ మ్మడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి శనివారం కరీంనగర్ లోని వారీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థానం లో నిలవాలని ఆకాంక్షించారు.



# పోగొట్టుకున్న ఫోన్ను బాధితునికి అందజేసిన ఖేడ్ పోలీసులు


నారాయణఖేడ్, మే10(వుదయం ప్రతినిధి): నాగలగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన తుర్కపల్లి బాలయ్య మొబైల్ ఫోన్ పోయిందని ఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేసి ఫిర్యాదును స్వీకరించారు. అనంతరం శనివారం ఖేడ్ ఎస్సై-2 మొగులయ్య బాధితుడికి ఫోను అందజేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# వీర జవాన్ మురళి నాయక్ కు నివాళి

జడ్చర్ల, మే10(వుదయం ప్రతినిధి): జడ్చర్ల పట్టణంలోని ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో శనివారం వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి అధ్యక్షురాలు బాలామణి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో శిరీష, రాధ, పల్లవి, హారిక, అంకిత వైష్ణవి, సంస్కార భారతీయ సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గంగాధర్ గౌడ్, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల సమ్మె నోటీస్

అచ్చంపేట, మే10(వుదయం ప్రతినిధి): అచ్చంపేట పట్టణంలోని సివిల్ సప్లై ఆఫీస్ గోదాంలో పనిచేస్తున్న అమాలీలు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గోదాం అధికారికి సమ్మె నోటిస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్, రాములు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాయడానికి తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సైదులు హమాలీలు రేవయ పాల్గొన్నారు.

# బిజినెస్





# మే 15 వరకు పౌర విమానాల

## రాకపోకలపై ఆంక్షలు..

ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది.




# పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం..

## రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్..

భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్టుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

# వ్యాపారంలో విజయానికి పంచతంత్రం..

## వారెన్ బఫెట్ చెప్పిన ఐదు సూత్రాలు

ప్రతి ఒక్కరూ తాము ఉన్నత స్థాయికి ఎదగాలని, డబ్బులు బాగా సంపాదించాలని, వ్యాపారంలో ప్రగతి సాధించాలని కోరుకుంటారు. ఆ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టబడతారు. వారిలో కొందరు విజయతీరాలకు చేరుకుంటారు. మరికొందరు మధ్యలోనే ఆగిపోతారు. ఏదైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, ఓర్పు, సహనం, ముందు చూపు అవసరం. మన కళ్ల ముందే విజయాలు సాధించిన వ్యక్తులు మనకు ఆదర్శంగా నిలుస్తారు. వారిలో అమెరికాకు చెందిన వ్యాపారవేత్త వారెన్ బఫెట్ ఒకరు. ఆయన పెట్టుబడి దారుడు, పరోపకారి, బెర్క్ షైర్ హాత్ వే కంపెనీ ఛైర్మన్. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు. మంచి పెట్టుబడులు పెట్టాలంటే తెలుసుకోవాల్సిన ఐదు విషయాలను ఆయన వెల్లడించారు. మూలధనాన్ని రక్షించుకోవడం పెట్టుబడిదారుల ప్రధాన బాధ్యతని బఫెట్ తెలిపారు. డబ్బును పోగొట్టుకుంటే మీరు రేసులో వెనుకబడిపోతారు. దాని నుంచి



కోలుకోవడం కష్టంగా మారుతుంది. ఒక స్టాక్ లో 50 శాతం నష్టపోతే, మరో దానిలో లాభాలు సంపాదించాలి. ముఖ్యంగా పెట్టుబడిలో నష్టాలను నివారించడానికి కష్టబడి పనిచేయడమే సరైన మార్గమని ఆయన నమ్మకం. ఎక్కువ డబ్బులు పెట్టి ఒక మంచి కంపెనీని కొనడం కంటే, తక్కువ డబ్బులతో మధ్యస్త కంపెనీ కొనడం ఉత్తమమని బఫెట్ చెబుతారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యత కలిగిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కలుగుతుంది. ఇది వ్యాపార రంగంలో పెద్ద మార్పును తీసుకువస్తుంది. దీర్ఘకాలంలో లాభాల బాటలో పయనించే అవకాశం కలుగుతుంది. భావోద్వేగాలను దూరంగా ఉండడం పెట్టుబడి దారుడి ప్రధాన లక్షణం. దీనినే బఫెట్ వ్యతిరేక పెట్టుబడి కళగా అభివర్ణించారు. మార్కెట్ బాగున్నప్పుడు ధరలు పెరుగుతాయి. దీని వల్ల నష్టాలు కలుగుతాయి. అయితే భయాందోళనలు తలెత్తినప్పుడు స్టాక్ ల ధరల తగ్గే అవకాశం ఉంది. ఆ సమయంలో మంచి డీల్ లను అందుకోవచ్చు. పెట్టుబడిదారుడికి ఓర్పు అనేది చ్ఛాలా అవసరం. పెట్టుబడి పెట్టిన వెంటనే లాభాల కోసం ఆలోచించడం సరి కాదు. మంచి కంపెనీలో ఏళ్ల తరబడి డబ్బులను నిల్వ ఉంచాలి. అసహనంగా ఉండే వారు తరచూ అధిక ధరలకు స్టాక్ లను కొనుగోలు చేసి, మార్కెట్లు పెరిగినప్పుడు తక్కువ ధరకు అమ్మేస్తారు. తద్వారా ఓపికతో వేచి ఉండే ఇన్వెస్టర్లు లాభాలు పొందుతారు. డబ్బులను సంపాదించడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఒక రకంగా చెప్పాలంటే నిద్ర పోతున్నప్పుడు కూడా డబ్బు సంపాదించడానికి మార్గం ఆలోచించాలి. లేకపోతే మీరు చనిపోయే వరకూ పని చేస్తూనే ఉంటారని వారెన్ బఫెట్ చెప్పారు. అంటే స్టాక్ లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులను ఇన్వెస్ట్ చేయాలి. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా అవి పెరుగుతూనే ఉంటాయి. కొత్త మార్గాలను అన్వేషించడం పెట్టుబడి దారుడికి చాలా అవసరం.

# పాకిస్తాన్‌కు అంతర్జాతీయ

## రుణ సంస్థల నుంచి భారీగా అప్పు..!




గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (IMF) చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్.



# ఎఫ్‌ఎంసిజి అమ్మకాల్లో మందగమనం

రోజవారి అవసరాల కోసం అత్యంత ఎక్కువగా ఉపయోగించే ఎఫ్‌ఎంసిజి అమ్మకాలు మందగించాయి. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో వీటి విక్రయాలు ఏకంగా 5.1 శాతం క్షీణించాయని నీల్సన్‌ఐక్యూ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. పానియాలు, కస్మోటిక్స్, ప్యాకేజింగ్ ఫుడ్, క్లీనింగ్ ఉత్పత్తులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉత్పత్తులు ఎఫ్‌ఎంసిజి రంగంలోకి వస్తాయి.

తక్కువ విలువ కలిగి ఎక్కువగా అమ్ముడయ్యే ఈ ఉత్పత్తుల అమ్మకాలు 2024 ఇదే మార్చి త్రైమాసికంలో 6.1 శాతం వృద్ధిని సాధించాయి. గడిచిన ఐదు త్రైమాసికాల నుంచి వీటి వృద్ధి సన్నగిల్లిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొంది. గ్రామీణ మార్కెట్ పట్టణ మార్కెట్ కంటే వేగంగా వద్ధి చెందుతూనే ఉంది. ఈ మార్కెట్ పట్టణాల కంటే గ్రామీణంలో ఎక్కువగా పెరుగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. "2024 తొలి త్రైమాసికంలోని డిమాండ్‌తో పోల్చితే 2025 ప్రథమ త్రైమాసికంలో గ్రామీణ వినియోగదారుల డిమాండ్ స్వల్పంగా పెరిగింది. పట్టణ మార్కెట్లతో పోల్చితే గ్రామీణ మార్కెట్లే మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పెరుగుదల, మార్కెట్లలో మార్పుల వల్ల చిన్న సంస్థలు, అన్‌బ్రాండెడ్ సంస్థలు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో అహార వినియోగ వృద్ధి 6 శాతం నుంచి 4.9 శాతానికి పడిపోయింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగం అమ్మకాల్లో 5.7 శాతం పెరుగుదల చోటు చేసకుంది. అయితే.. గతేడాది మార్చి త్రైమాసికంలో 10.8 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువ." అని నీల్సన్‌ఐక్యూ రిపోర్ట్ పేర్కొంది.

# జాతీయం – అంతర్జాతీయం

## డిఫెన్స్ యాక్ట్ పరిధిలో రాష్ట్రాల చర్యలు



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌తో ఇప్పటి ఘర్షణల నేపథ్యంలో శుక్రవారం కేంద్ర హెూం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలూ , కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక మార్గదర్శకాలు వెలువరించింది. యుద్ధం లేదా సంఘర్షణల దశల్లో పౌరుల భద్రతకు తీసుకోవల్సిన చర్యలను ఈ చట్టంలో పొందుపర్చి ఉంచారు. ఈ సివిల్ డిఫెన్స్ యాక్ట్ లోని నిబంధనల మేరకు రాష్ట్రాలు పౌరుల భద్రతా చర్యలు చేపట్టాల్సిన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీనికి 1968 నాటి సంబంధిత యాక్ట్‌ను ప్రామాణికంగా తీసుకుని తీరాలి. అత్యవసర జాతీయ భద్రత విపత్కర పరిస్థితుల దశలో రాష్ట్రాలు తమ ప్రాంత పరిస్థితులను బట్టి వెంట వెంట తగు చర్యలు తీసుకునేందుకు రాష్ట్రాలు తగు అధికారం సంతరించుకుంటాయి. ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడటం, జాతీయ కీలక సంస్థల స్థావరాల రక్షణ, సరైన భద్రత వంటి వాటి కోసం ఈ చట్టం పరిధిలో రాష్ట్రాలు వెంటనే రంగంలోకి దిగే అవకాశం ఉంటుంది. నిద్రాణంగా ఉండే ఈ యాక్ట్‌ను ఇటువంటి ఘర్షణలు , యుద్ధం సమయంలో తిరిగి వాడుకునేందుకు వీలుంటుంది. దీనిని రాష్ట్రాలు, యుటిలకు ఇప్పుడు కేంద్రం సరైన విధంగా గుర్తు చేసింది. జాతీయ ప్రయోజనాల కేంద్రీకృత సంస్థల రక్షణ , పౌరుల భద్రతకు ఈ ప్రత్యేక యాక్ట్ ద్వారా వీలుంటుంది. కేంద్రానికి సరైన సమాచారం ద్వారా యాక్ట్ నిబంధనలను పాటిస్తూ రాష్ట్రాలు వెనువెంటనే తక్షణ చర్యలకు దిగడం ద్వారా అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా చూసుకునేందుకు వీలుంటుంది.

## రెడ్ స్క్వేర్‌లో ఘనంగా విక్టరీ డే పరేడ్ ఉత్సవాలు



మాస్కో : విక్టరీ డే పరేడ్ సందర్భంగా రష్యా శుక్రవారం ఉదయం రెడ్ స్క్వేర్‌లో తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై సోవియట్ యూనియన్ సాధించిన విజయానికి గుర్తుగా మాస్కోలో జరుగుతున్న ఈ విజయోత్సవాలకు దాదాపు 30 మంది పైగా ప్రపంచ నేతలు హాజరయ్యారు. హాజరైన వారిలో చైనా అధ్యక్షులు జి జిన్‌పింగ్, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డసిల్వా, వెనిజులా అధినేత నికొలస్ మదురో, క్యూబా అధ్యక్షులు కానెల్ సహా పలువురు రష్యా మిత్ర దేశాల నేతలు కూడా వున్నారు. కాగా ఈ ఉత్సవాలకు వచ్చిన యురోపియన్ నేతల్లో సెర్బియా, స్లోవేకియా అధ్యక్షులు మాత్రమే వున్నారు. చివరి నిముషంలో అజర్‌బైజాన్, లావోస్ అధ్యక్షుల పర్యటనలు రద్దయ్యాయి. అమెరికా నుండి ఉన్నత స్థాయిలో అధికారులెవరూ ఈ పరేడ్‌లో పాల్గనలేదు. ఆర్మేనియా, ఇజ్రాయిల్, మంగోలియా, అమెరికా సహా పలు దేశాలకు చెందిన రెండో ప్రపంచ యుద్ధ వీరులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. పరేడ్ ప్రారంభం కాగానే రష్యా రక్షణ మంత్రి ఆంద్రె బెలూసొవ్ సైనిక బలగాను అభినందించారు. పరేడ్‌లో 11 వేల మందికి పైగా సైనికులు కవాతు నిర్వహించారు. ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ పేరుతో ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గన్న మరో 1500 మంది సైనికులు కూడా ఈ కవాతులో పాల్గన్నారు. మిత్రదేశాల సైన్యం కూడా ఈ కార్యక్రమంలో పాల్గంది. మాస్కోతో పాటుగా రష్యా వ్యాప్తంగా ఇతర నగరాలైన సెయింట్ పీటర్స్‌బర్గ్, వ్లాదివొస్తొక్, ఉలన్‌ఉడ్, నొవొసిబ్‌రిస్టిక్, ఉఫా, కజన్, తదితర నగరాల్లో విక్టరీ డే ఉత్సవాలు జరిగాయి. రెడ్ స్క్వేర్‌లో సాంప్రదాయ విజయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేసే ప్రసంగంలో భాగంగా పుతిన్ ప్రసంగించారు. "వాస్తవం, న్యాయం మన పక్షాన వున్నాయి. యావత్ దేశంమన సమాజం, మన ప్రజలు ఈ ప్రత్యేక మిలటరీ ఆపరేషన్‌లో పాల్గన్నవారి వెంట వున్నారు." అని వ్యాఖ్యానించారు. "వారి సాహసాన్ని, కృత నిశ్చయాన్ని చూసి మేం గర్వపడుతున్నాం. ఆ స్ఫూర్తి బలమే మాకు ఎప్పుడూ విజయాన్ని అందిస్తుంది." అని పుతిన్ పేర్కొన్నారు. నాజీవాదం, రష్యా ఫోబియా, యూదు విముఖతలకు వ్యతిరేకంగా రష్యా పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధం నుండి నేర్చుకున్న గుణపాఠాలను గుర్తుంచుకుంటామన్నారు. ఆ సంఘటనలను వక్రీకరించడాన్ని ఎన్నడూ అనుమతించబోమన్నారు.

## పాకిస్తాన్‌కు గట్టి జవాబు ఇస్తున్నాం



న్యూఢిల్లీ : పాకిస్తాన్‌కు గట్టి జవాబు ఇస్తున్నామని కల్నర్ సోఫియా ఖురేషి తెలిపారు. శనివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో కల్నర్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. పాకిస్తాన్ రెచ్చగొడుతూ దాడులు చేస్తూనే ఉందన్నారు. 24 చోట్ల ఫైటర్ జెట్లతో దాడికి ప్రయత్నించిందని.. పాకిస్తాన్ భారత సరిహద్దుల వెంట భారీగా దాడులు చేస్తోందని తెలిపారు. శ్రీనగర్, అవంతీపురా, ఉద్ధంపూర్ వైమానిక స్థావరాలపై దాడులు చేసిందన్నారు. ప్రతీగా పాకిస్తాన్ ఎయిర్ బేస్‌లపై భారత్ ప్రతిదాడులు చేసిందన్నా. భారత్ పూర్తి సంయమనంతో వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రతిదాడుల్లో భాగంగా బాలిస్టిక్ క్షిపణులను వాడుతున్నామన్నారు. %ం%-400ను ధ్వంసం చేశామంటూ పాక్ తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ మాట్లాడుతూ.. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ మిస్సైల్ దాడులకు పాల్పడుతుందన్నారు. పాక్ ఫైటర్ జెట్లు పదేపదే భారత భూభాగంలోకి చొచ్చుకువస్తున్నాయన్నారు. పంజాబ్‌లోని పలు కీలకమైన ఎయిర్ బేస్‌లను లక్ష్యంగా చేసుకున్నాయని.. మానవత్వం మరిచి శ్రీనగర్‌లోని స్కూళ్లు, ఆసుపత్రులపై కూడా దాడులకు తెగబడుతోందన్నారు. రాడార్ కేంద్రాలు, ఆయుధ నిల్వ కేంద్రాలను కూడా టార్గెట్ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనగర్‌లోని విద్యా సంస్థలు, వైద్యాలయాలపై దాడులు చేయడం వారి మానవత్వం లేని చర్యలకు నిదర్శనమన్నారు. అయితే భారత సైన్యం పూర్తి అప్రమత్తతతో ఉంటూ శత్రువుల ప్రతి చర్యను తిప్పికొడుతోందన్నారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఈ రోజు ఉదయం కూడా దాడులు చేసిందన్నారు. పాక్ సైన్యం సామాన్య ప్రజలను, వారి ఇళ్లను టార్గెట్‌గా చేసుకుని దాడులు చేస్తుందన్నారు. పాక్ దాడులకు భారత సైన్యం ప్రతిదాడి చేస్తున్నట్లు తెలిపారు.


## ప్రధాని షెహబాజ్ షరీఫ్ పిరికివాడు



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ ప్రజలు, నేతలు, సైన్యం భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న వేళ%ూ%పాకిస్తాన్ పార్లమెంట్ సభ్యుడే ఏకంగా ఆ దేశ ప్రధానిపై విపరీతమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ పిరికివాడు అని వ్యాఖ్యానించారు. ప్రధాని తీరే ఇలావుంటే భారత్‌పై ఏ విధంగా పోరాడగలమంటూ ఆయన వ్యాఖ్యానించారు. భారత దాడుల గురించి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ ఎంపి తహీర్ ఇక్బాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రధాని షరీఫ్‌పై ఎంపి చేసిన ఈ వ్యాఖ్యలు వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. పాక్‌లోని పలు లక్ష్యాలపై భారత్ దాడులు చేసిన వెంటనే షరీఫ్ పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఆయన ఆ సమావేశంలో వ్యవహరించిన తీరు చాలా పేలవంగా వుందంటూ కూడా పలువురు నెటిజన్లు ట్రోల్ చేశారు.

## ఆహార ధాన్యాలకు కొదువ లేదు..



న్యూఢిల్లీ: దేశంలో డిమాండ్‌కు తగినట్టు ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉన్నాయని, నిత్యావసరాలను అక్రమంగా నిల్వచేసి కృత్రిమ కొరతను సృష్టించడానికి ప్రయత్నించరాదని ప్రభుత్వం హెూల్‌సేల్ వ్యాపారులను హెచ్చరించింది. భారత్ పాకిస్థాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందడం కానీ, ఆహార ధాన్యాల కొనుగోలుకు మార్కెట్లకు పరుగులు తీయడం కానీ అక్కరలేదని కేంద్ర ఆహార , వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సామాజిక మాధ్యమంలో విజ్ఞప్తి చేశారు. హెూల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, వ్యాపార సంస్థలు చట్టపరసంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా నిత్యావసరాలను అక్రమంగా దాచిపెట్టినా, నిల్వచేసినా, నిత్యావసరాల చట్టం కింద శిక్షకు గురవుతారని హెచ్చరించారు. బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు, ఇవన్నీ మామూలు స్థాయి కన్నా ఎక్కువగానే అందుబాటులో ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం దేశంలో ఆహార ధాన్యాల నిల్వలపైన, రుతుపవనాలతో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధతపై సమీక్షించారు. పాక్‌తో సాగుతున్న సంఘర్షణ కారణంగా సరిహద్దుల్లోని రైతులు విత్తనాలు నాటే పనుల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు సూచనలిస్తూ సహకరించాలన్నారు. సరిహద్దుల్లోని గ్రామాలు ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడితే వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో మాట్లాడతానని చెప్పారు. ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితిని వివరిస్తూ వరిధాన్యం సాధారణ నిల్వలు 135 లక్షల టన్నులు కాగా, ప్రస్తుతం 356.42 లక్షల టన్నుల వరకు ఉన్నాయని, అలాగే గోధుమలు సాధారణ నిల్వ 276 లక్షల టన్నులు కాగా, ప్రస్తుతం 383.32 లక్షల టన్నుల వరకు ఉన్నాయని వివరించారు. ఇవేకాక 17 లక్షల టన్నుల ఖాద్యతైలాల నిల్వలు ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు చక్కెర మార్కెటింగ్ సీజన్ కాగా, 79 లక్షల టన్నుల చక్కెర నిల్వలతో సీజన్ ప్రారంభమవుతుందని, 262 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి కావచ్చని అంచనా వేశారు.

ప్రస్తుతం దాదాపు 257 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయిందని చెప్పారు.

## శ్రీనగర్‌లో టెన్షన్ టెన్షన్.. ఆందోళనలో ఎన్ఐటి విద్యార్థులు

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో శ్రీనగర్‌లో ఎన్ఐటి విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోత మోగుతుండడంతో విద్యార్థులు భయంతో వణికిపోతున్నారు. శ్రీనగర్ ఎన్ఐటిలో 300 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. పది మంది తెలుగు విద్యార్థులు ఉన్నట్టు సమాచారం. విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించనున్నారు. విద్యార్థులను స్వస్థలాలకు పంపేందుకు భద్రతా అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ తమని కాపాడాలని తెలంగాణ పౌరులు ఎమర్జెన్సీ కాల్స్ చేశారు. సరిహద్దుల్లో చిక్కుకున్నామని సహాయం చేయాలని 30 ఫోన్ కాల్స్ చేసినట్టు సమాచారం. 8 మందిని సురక్షితంగా కాపాడినట్టు కంట్రోల్ రూమ్ అధికారులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఎపి, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతాలని తరలించాలని కోరడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు.

యూనివర్సిటీ అధికారులు, కలెక్టర్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 23 మంది విద్యార్థులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## మేము జోక్యం చేసుకోం




న్యూయార్క్ : భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న తరుణంలో ఆ విషయంలో తాము జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని అమెరికా పేర్కొంది. ప్రాథమికంగా అది తమ పని కాదని వ్యాఖ్యానించింది. గురువారం ఒక టివి ఇంటర్వ్యూలో అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్తాన్‌లను అమెరికా నియంత్రించలేదన్నారు. అయితే ఆ రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించుకునేలా తాము ప్రోత్సహించగలమని చెప్పుకొచ్చారు. అణ్వాయుధ దేశాలు ఎప్పుడైనా ఢ కొంటే, ప్రధాన ఘర్షణగా మారితే తాము కూడా ఆందోళన చెందుతామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారాలని అమెరికా కోరుకుంటోందని, ఈ మేరకు అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్క్ రూబియో చేసిన ప్రకటనలను వాన్స్ ఉదహరించారు. దౌత్యపరమైన మార్గాల ద్వారా ఈ ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.

## సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్ అదనపు డిప్యూటీ కమిషనర్ తో పాటు ఐదుగురు మృతి



భారత్-పాక్ సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. పాక్ (%×అస జం్రఖుఎ%) యథేచ్ఛగా కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తోంది. సరిహద్దుల్లో పాక్ డ్రోన్ల వర్షం కురుపిస్తోంది. భారత భద్రత బలగాలను పాక్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. జమ్ము కశ్మీర్‌లో పాక్ రేంజర్లు జరిపిన కాల్పుల్లో అదనపు డిప్యూటీ కమిషనర్ రాజ్ కుమార్ తాపతో మరో ఐదుగురు మృతి చెందినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. రాజ్ కుమారి నివసిస్తున్న ఇంటి(క్వార్టర్)పై షెల్ పడడంతో కన్నుమూశాడు. ఈ ఘటనలో మరో ఇద్దరు అధికారులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అధికారి మృతిపట్ల సిఎం ఒమర్ అబ్దుల్లా సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శ్రీనగర్ నుంచి ప్రారంభిస్తే గుజరాత్ వరకు పాక్ దాడులకు పాల్పడుతోంది. పఠాన్‌కోట్‌లో పేలుళ్ల శబ్దాలు మారుమోగుతుండడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచే భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయి. పాక్ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

## సరిహద్దు గ్రామాల్లో కవల పిల్లలు మృతి.. తల్లులకు ఎంతకాలం ఈ కడుపుకోత?



శ్రీనగర్ : సరిహద్దులో పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. దీంతో పలువురు సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. చిన్నపిల్లలు మృతి చెందడంపై జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మోహబూబా ముఫ్తీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉద్వేగానికి గురయ్యారు. " కళ్లముందే ఆటలాడిన కవలలు అంతలోనే రక్తపు మడుగులో కనిపించారు. ఇలా ఎదురుకాల్పుల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు , మహిళలు చేసిన తప్పేంటి ? ఇది ఎక్కడివరకు వెళ్తుంది. జమ్ముకశ్మీర్ ప్రజలు మరీ ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల వారు ఇంకా ఎంతకాలం బాధపడాలి. ? తల్లులకు ఎంతకాలం ఈ కడుపుకోత ? అని ప్రశ్నించారు. అలా మాట్లాడుతూ ఆమె కంటతడిపెట్టారు. ఆపరేషన్ సిందూర్‌తో దిక్కుతోచని పాకిస్థాన్, సరిహద్దులో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కుప్వారా, బారాముల్లా, ఉరీ, పూంఛ్, మెంథార్, రాజౌరీ సెక్టార్లలో మోర్టార్లు, శక్తివంతమైన శతఘ్నులతో కాల్పులకు తెగబడింది. దీంతో బుధ, గురువారాల్లో 16 మంది మరణించారు. అందులో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. పూంఛ్ సెక్టారులో చనిపోయిన వారిలో లాన్స్‌నాయక్ దినేశ్ కుమార్ (32) ఉన్నారు. ఆయన హర్యాణాకు చెందిన వారు. గురువారం అర్ధరాత్రి దాడిన తరువాత పూంచ్ ,రాజౌరీ, జమ్ములో మరోసారి పాక్ కాల్పులు, షెల్లింగ్ జరిపింది. క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను మనదేశం పైకి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్ము, కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌ల పైకి వాటిని వదిలింది. వాటన్నింటినీ మనసైన్యం చిత్తు చేసింది.

## సరిహద్దుల్లో డ్రోన్ వార్

న్యూఢిల్లీ : సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. పాక్ యథేచ్ఛగా కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తోంది. శుక్రవారంనా డు రాత్రి నియంత్రణ రేఖతో పాటు జమ్మూ, పంజాబ్, రాజస్థాన్, గుజరా త్ సరిహద్దుల్లో పాక్ డ్రోన్ల వర్షం కురిపించింది. ఆయా రాష్ట్రాల్లోని మొత్తం 20పట్టణాలను లక్షంగా చేసుకుంది. అయితే భారత బలగాలను పాక్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అవంతిపోరా ఎయిర్‌బేస్, ఎయిర్‌పోర్ట్‌పై దాడియత్నాన్ని బలగాలు భగ్నం చేశాయి. మరోవైపు శ్రీనగర్‌లో రాత్రి 9.22గంటలకు భారీ పేలుడు శబ్దం వినిపించింది. మూడు రాష్ట్రాల్లో పలు చోట్ల కాల్పులు, పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. పఠాన్‌కోట్, సాంబా, జైసల్మీర్, బార్మర్, పోఖ్రాన్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాక్ యత్నించింది. పంజాబ్‌లోని అమృత్‌సర్, హెూషియాపూర్, గురుదాస్‌పూర్, టార్న్‌టరన్‌లలో కూడా డ్రోన్‌దాడులకు దిగింది. ఫిరోజ్‌పూర్‌లోని జనావాసాలను డ్రోన్లు టార్గెట్ చేసుకున్నాయి. ఈ ఘటన లో ఓ కుటుంబానికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. జమ్మూలో రెండు భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. దీంతో పెద్ద ఎత్తున సైరన్ల మోత మోగింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ధ్రువీకరించారు. స్థానిక మసీదుల్లోని మైక్‌లను ఉపయోగించి ఇళ్లలోని లైట్లను ఆపాలని అధికారులు ప్రజలకు సూచించారు. వెంటనే జమ్మూ వ్యాప్తంగా బ్లాక్‌ఔట్ పాటించడంతో పట్టణం మొత్తం చీకట్లు అలుముకున్నాయి. సంబంధిత చిత్రాలను సిఎం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఉధంపూర్‌లో పూర్తిగా బ్లాక్‌ఔట్ పాటించారు. అఖ్నూర్, సాంబా, పూంచ్ సెక్టార్‌లో పాక్ వైపు నుంచి కాల్పుల మోత మోగింది. ఎల్‌వోసి వెంట కాల్పుల శబ్దాలతో పాటు పేలుళ్లు జరిగినట్లు తెలిసింది. యూరీ, రాజౌరి సరిహద్దుల్లోని నివాసాలను పాక్ సేనలు లక్షంగా ఎంచుకుని కాల్పులకుదిగాయి. హర్యానాలోని పంచకులా, అంబాలోనూ బ్లాక్ ఔట్ పాటించారు.

# చక్కని ఆరోగ్యం

## దీంతో ఎంత పెద్ద రోగమైనా పారిపోవాల్సిందే..



రామ ఫలం, సీత ఫలం (కస్టర్డ్ యాపిల్)తో సమానమైన లక్షణాలు కలిగి ఉంటుందని చాలామందికి తెలుసు. శీతాకాలం నుంచి వేసవి కాలంలోకి మారే సమయంలో ఈ పండు మార్కెట్లలో సులభంగా దొరుకుతుంది. రుచిలో సీత ఫలంతో పోలిస్తే ఎట్టి తేడా లేకుండా అదే స్వీట్, క్రీమీ అనుభూతిని అందిస్తుంది. సీజనల్‌గా మాత్రమే అందుబాటులో ఉండే ఈ రామ ఫలం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని తెలిస్తే దీనిని ఎవరూ వదులుకోరు. ఈ పండులో విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి, దీనిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి. సహజంగా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ పండు అనేక విధాలుగా శరీరానికి ఉపయోగపడుతుంది. కస్టర్డ్ యాపిల్ లేదా రామ్ సీతాఫలం అని పిలిచే ఈ పండు, దక్షిణ అమెరికా, కరీబియన్ ప్రాంతాల్లో పుట్టిన ఉష్ణమండల పండు. భారతదేశంలో అస్సాం, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో ఈ పండు సీజనల్‌గా లభిస్తుంది. ఈ పండు ఆకుపచ్చ, ముళ్లతో కూడిన బయటి తొక్క, తెల్లటి, గుజ్జు కలిగిన గుండు కలిగి ఉంటుంది. రుచిలో తీపి, పులుపు కలగలిపిన ఈ పండు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. రామ్ సీత ఫలం విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడితే, విటమిన్ ఎ చర్మం, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, అజీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. రామ్ సీత ఫలం, ముఖ్యంగా సౌర్‌సాప్ (ముళ్ల సీత ఫలం), క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలను కలిగి ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయని చెబుతారు. ఆశ్చర్యకరంగా ఇందులోని కొన్ని సమ్మేళనాలు కీమోథెరపీ కంటే ఎక్కువ శక్తితో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని కొన్ని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ పండులోని అధిక విటమిన్ సి స్థాయిలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది సీజనల్ అనారోగ్యాలు, జలుబు, జ్వరం వంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది.

రామ్ సీత ఫలం యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని హానికర టాక్సిన్స్‌ను తొలగించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ లక్షణం ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఉపయోగకరం. రామ్ సీత ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ పండు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శరీరంలో ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండెకు రక్షణ కల్పిస్తుంది. విటమిన్ ఎ సమృద్ధిగా ఉండే రామ్ సీత ఫలం చర్మం, జుట్టు, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై మొటిమలు, వయసు ముదిరిన ఛాయలను తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లకు సంబంధించిన సమస్యలను నివారించడంలో కూడా ఈ పండు ప్రయోజనకరంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించి, గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రామ్ సీత ఫలం తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ మెరుగుపడుతుంది.

## ముక్కులో నుండి రక్తం వస్తుందా..?




వేసవికాలం రాగానే ఉష్ణోగ్రతలు తీవ్రమవుతాయి. వేడి అధికంగా ఉన్న రోజుల్లో శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది. నీరు తగ్గిపోతే ముక్కులో ఉండే లోపలి భాగాలు పొడిబారి బలహీనంగా మారుతాయి. అలాంటి పరిస్థితుల్లో ముక్కులో చిల్లు పడి రక్తం కారడం మొదలవుతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చు. శరీరానికి అవసరమైన తేమ అందాలంటే ప్రతిరోజూ ఎక్కువగా నీరు తాగాలి. వేడి ఎక్కువగా ఉన్న రోజులలో కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగడం మంచిది. అదనంగా కొబ్బరినీరు, నిమ్మకాయ రసం వంటివి కూడా తాగితే ఒంట్లో నీరు సరిగ్గా ఉంటుంది. నీటి ద్వారా లోపలికి తేమ చొచ్చుకుపోతే ముక్కు పొడిబారే ప్రమాదం తగ్గుతుంది. వేసవిలో పొడి గాలి ప్రభావం వల్ల ముక్కు లోపలి చర్మం ఎండిపోతుంది. దీన్ని నివారించేందుకు వాసెలిన్ లేదా ముక్కుకు సంబంధించిన మృదువైన మాయిశ్చరైజర్‌ను రోజుకు రెండు మూడు సార్లు వాడాలి. ఇది లోపలి పొరలకు తేమ అందించి చిల్లు పడి రక్తం కారే అవకాశం తగ్గిస్తుంది. బయట సూర్యుడు మండిపోతున్న సమయంలో నేరుగా వెలుతురు తాకకుండా చూసుకోవాలి. తలపై స్కార్ఫ్ లేదా బట్టతో ముఖం కవర్ చేసుకుంటే వేడి తక్కువగా తగులుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంట్లో గాలిలో నీటి శాతం తగ్గిపోతే ముక్కు ఎండిపోయి ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు హ్యూమిడిఫైయర్ లేదా తక్కువ టెంపరేచర్‌లో పనిచేసే ఏసీ వాడితే గాలిలో తేమ పెరుగుతుంది. ఇది ముక్కులో తడిని ఉంచుతుంది. ముక్కు దిబ్బడగా ఉంటే గట్టిగా ఊపిరి పీల్చినా లేదా గట్టిగా తుమ్మినా లోపల రక్తనాళాలు పగిలిపోవచ్చు. అలాంటప్పుడు మెల్లగా శుభ్రం చేయాలి. సలైన్ స్ప్రే వాడితే ముక్కు శుభ్రంగా అవ్వడమే కాకుండా తడిగా కూడా ఉంటుంది. పొడిబారిన ముక్కులో కొందరికి దురదగా అనిపిస్తుంది. అప్పుడు గోకితే లోపల నాజూకైన నాళాలు దెబ్బతిని రక్తం కారుతుంది. అందుకే చేతులతో ముక్కు గోకకుండా జాగ్రత్త పడాలి. నిద్రపోయేటప్పుడు తల కొంచెం పైకి ఉండేలా దిండు పెట్టుకుంటే ముక్కు మీద ఎక్కువ బరువు పడదు. దానివల్ల రాత్రిపూట ముక్కులోంచి రక్తం రాకుండా ఉంటుంది. తరచుగా ముక్కులోంచి రక్తం కారుతూ ఉంటే లేదా ఒకేసారి ఎక్కువ వస్తే లైట్ తీసుకోకూడదు. తప్పకుండా డాక్టర్‌ను కలవాలి. ఇది ఎప్పటికీ తగ్గని సమస్య అయితే అసలు కారణం ఏంటో తెలుసుకొని సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలి.

## ఈ కూరగాయలు తింటే మలబద్ధకం గ్యారెంటీ..?



ఆహారం శరీరానికి శక్తినిస్తుంది, ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కానీ ప్రతి ఆహార పదార్థం అందరికీ ఒకేలా పనిచేయదు. కొన్ని పోషకాలతో నిండిన కూరగాయలు కూడా కొంతమందిలో జీర్ణ సమస్యలు కలిగించవచ్చు. ముఖ్యంగా మలబద్ధకం సమస్య కొన్ని కూరగాయల కారణంగా తలెత్తే అవకాశముంది. బెండకాయను చాలా మంది ఫ్రైగా చేసి తినడం ఇష్టపడతారు. ఇందులోని పీచు అధికంగా ఉండటంతోపాటు, జిగట పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొందరికి సులభంగా జీర్ణం కావు. తరచూ ఎక్కువగా తీసుకుంటే మలబద్ధకానికి దారి తీస్తుంది. బాగా జీర్ణం కాని ఆహారం పేగుల్లో ఎక్కువసేపు ఉండిపోతే మలం సరిగా బయటకు రాదు. బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ మొలకలలో ఫైటోకెమికల్స్, విటమిన్లు మెండుగా ఉన్నప్పటికీ.. కొంతమందిలో ఈ కూరగాయలు తీసుకున్న వెంటనే ఉబ్బసం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి పరిస్థితుల్లో మల విసర్జన సాఫీగా జరగక మలబద్ధకం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వీటిని బాగా వండకుండా తింటే ఇబ్బందులు తలెత్తవచ్చు. క్యారెట్‌ను ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయగా భావిస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కానీ దీన్ని పచ్చిగా తీసుకున్నప్పుడు లేదా అధిక మోతాదులో తిన్నప్పుడు జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. తిన్నది సరిగా జీర్ణం కాకపోతే మలం గట్టిగా అయి మలబద్ధకం వస్తుంది. సెలెరీలో కరగని పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. శరీరానికి ఇది అంతగా సరిపోకపోతే మల విసర్జనలో ఆటంకం కలిగి మలబద్ధకంగా మారుతుంది. ఈ కూరగాయను తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. పైవన్నీ మన ఆరోగ్యానికి మంచి కూరగాయలే అయినా.. కొన్నిసార్లు వీటి వల్ల మలబద్ధకం లాంటి సమస్యలు రావచ్చు. మన శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకొని మనం తినే విధానాన్ని మార్చుకోవడం మంచిది. ఒకవేళ సమస్యలు ఎక్కువైతే డాక్టర్ ను కలవడం ఉత్తమం.




## కాకరకాయ అని పారిపోతున్నారా..?

కాకరకాయ చూడగానే చాలా మంది ముఖం తిప్పేసుకుంటారు.. కానీ, కాకరకాయ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే చిన్న ముక్కకూడా వదిలిపెట్టకుండా తినేస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే కాకరకాయ ఒక ఔషధం కంటే తక్కువేమి కాదని అంటున్నారు. కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, ఇతర కడుపు సమస్యలను తగ్గిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. హానికరమైన వ్యాధులతో పోరాడి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కాకరకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. కాకరకాయ జ్యూస్ చర్మాన్ని శుభ్రంగా, ప్రకాశవంతంగా చేస్తుంది. దీనిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, మచ్చలు ఇతర చర్మ వ్యాధులను తగ్గిస్తాయి. అంతేకాదు. కాకరకాయను క్రమం తప్పకుండా తీసుకోవటం వల్ల జుట్టుకు పోషణనిస్తుంది. చుండ్రును తగ్గిస్తుంది. జుట్టును బలంగా, మెరిసేలా చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో కూడా కాకరకాయ సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాకరకాయ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచి ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. కాకరకాయ అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించే గుణం ఉంటుంది. డయాబెటీస్‌తో బాధపడేవారికి ఇన్సూలిన్ నిరోధకతను కలిగి ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలను తొలగిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సరైన జీర్ణక్రియను కూడా నిర్వహిస్తుంది. కాకరకాయ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి కాకరకాయ మంచిది. బరువు తగ్గాలని ప్రయత్నించేవారు క్రమం తప్పకుండా ఈ కాకరకాయ కూరగా, లేదంటే జ్యూస్‌గా కూడా తీసుకొచ్చునని చెబుతున్నారు. కాకరకాయ జీవక్రియను పెంచుతుంది. ఫ్యాట్ బర్నింగ్ కెపాసిటీ కలిగి ఉండదు. కాకరకాయ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది

## బండి మీద బజ్జీలు మీ ఫేవరెట్టా



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము. రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ A, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు. బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి. బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## ఈ సూపర్ ఫుడ్స్ తింటే షుగర్ ఇక మీ జోలికి రాదు..!

రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడం మధుమేహ బాధితులకు ఎంతో ముఖ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన పదార్థాలను చేర్చడం ద్వారా మంచి ఫలితాలు కనిపించొచ్చు. పసుపు.. శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచే సహజ ఔషధంగా పురాతన కాలం నుంచి ఉపయోగంలో ఉంది. ఇందులో ఉండే ముఖ్యమైన కర్క్యూమిన్ పదార్థం శరీర ఇన్సులిన్ వినియోగాన్ని పెంచేలా పని చేస్తుంది. దీన్ని తేనెతో కలిపి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయి సమతుల్యంలోకి వచ్చేందుకు సహకరిస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. ఉసిరిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి శరీరానికి రోగనిరోధక శక్తిని అందించడమే కాకుండా.. షుగర్ నియంత్రణలోనూ ఉపయోగకరంగా ఉంటుంది. ఉసిరి రసం లేదా తాజా ఉసిరికాయ మధుమేహ నియంత్రణకు మంచి సహాయకారిగా మారుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయి తగ్గించేందుకు సహాయం చేస్తుంది. దాల్చిన చెక్క ఆహారంలో ఉపయోగించడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పని చేస్తుంది. దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల శరీరానికి ఇన్సులిన్‌ను మెరుగైన రీతిలో ఉపయోగించుకునే సామర్థ్యం కలుగుతుంది. టీ లేదా గోరు వెచ్చని నీటితో దీన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. బ్రొకోలీ, క్యాబేజీ వంటి కూరగాయలు విటమిన్ సి, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. గ్లూకోజ్‌ను శరీరంలో శక్తిగా మార్చే ప్రక్రియను మెరుగుపరచడంలో ఈ పదార్థాలు పాత్ర పోషిస్తాయి. ఇవి తరచూ భోజనంలో చేర్చడం ద్వారా చక్కెర నియంత్రణకు తోడ్పడతాయి. యాపిల్‌లో ఉండే ఫైబర్ వల్ల తీసుకున్న ఆహారం రక్తప్రవాహంలోకి చక్కెరగా త్వరగా మారకుండా సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఒక యాపిల్ తింటే శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు గ్లూకోజ్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం, వాల్ నట్స్, చియా గింజలు.. ఈ డ్రైఫ్రూట్లు శరీరానికి శక్తిని అందిస్తూ.. ఒక్కసారిగా షుగర్ పెరగకుండా నియంత్రణలో ఉంచేందుకు దోహదపడతాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగి ఉండటం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యం చేస్తాయి.

చిన్న పరిమాణంలో రోజు తీసుకోవచ్చు. పొటాషియం, ఫైబర్, విటమిన్ సి అధికంగా ఉండే ఈ పదార్థాలు షుగర్‌ను తగ్గించడంలో సహకరిస్తాయి. నారింజ, ముల్లంగి, క్యారెట్ లాంటి పదార్థాలను ఆహారంలో చేర్చడం వల్ల మధుమేహ లక్షణాలు తగ్గే అవకాశం ఉంది. ఈ పదార్థాలను రోజూ సరైన మోతాదులో తీసుకుంటే మధుమేహాన్ని నియంత్రించగలుగుతారు. వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ఈ సూపర్ ఫుడ్స్‌ను ఆహారంలో చేర్చడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



# సినిమా





## రౌడీ హీరో బర్త్ డే స్పెషల్..
## వీడి14 ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు తన 36న పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. ఇక విజయ్ బర్త్‌డే కానుకగా ఆయన నటిస్తున్న సినిమాల్లో నుంచి అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కింగ్‌డమ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల కాగా.. తాజాగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ వీడి14కి సంబంధించి బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రయూనిట్. అయితే ఈ పోస్టర్‌లో విజయ్ ముఖాన్ని చూపించలేదు. ఒక దేవుడి విగ్రహం ముందు విజయ్ ధ్యానం చేస్తున్నట్లుగా ఉంది. కేవలం వీపు భాగాన్ని మాత్రమే చూపించారు. ఈ పోస్టర్‌లో విజయ్ కండల తిరిగిన శరీరంతో ఆకట్టుకుంటున్నాడు. దీంతో ఈ పోస్టర్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించబోతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో 1854 – 1878 మధ్య కాలంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. దీంట్లో విజయ్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి. ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం.

### నాని-సుజీత్ మూవీకి లైన్ క్లియర్..
## టైటిల్ కూడా ఫిక్స్ అయినట్టేనా?



నేచురల్ స్టార్ నాని వరుస సక్సెస్‌లతో దూసుకుపోతున్నాడు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన కోర్టు చిత్రం మంచి విజయం సాధించింది. ఇక నటుడిగా హిట్ 3తో పెద్ద సక్సెస్ సాధించాడు. ఇక ఇప్పుడు ది ప్యారడైజ్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీతోను పెద్ద హిట్ కొడతాడని భావిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అభిమానులు భారీ అంచనాలు అయితే ఉన్నాయి. రియలిస్టిక్ డ్రామాగా ఈ మూవీతో సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అంటున్నారు. అయితే లైనప్ చాలా పెద్దగానే ఉన్నట్టు తెలుస్తుంది. నానికి చాలా కాలం క్రితమే సుజీత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది. అయితే సుజిత్.. పవన్ కళ్యాణ్‌తో ఓజీ చేస్తుండగా , ఈ ప్రాజెక్ట్ చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉంది. రాజకీయాల్లో పవన్ బిజీగా ఉండటంతో మధ్యలో షూటింగ్ నిలిచినా, రీసెంట్ గా ఆయన డేట్స్ ఇచ్చి మరల సెట్స్ పైకి వచ్చారు. ఓజీ వచ్చే ఆగస్టు–సెప్టెంబర్ లో విడుదల కానుందని తెలుస్తుంది. ఆ తర్వాత సుజీత్ పూర్తి స్థాయిలో నాని ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నాడు. దసరా తర్వాత ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవు తాయని, వచ్చే ఏడాది ప్రారంభంలో షూటింగ్ మొదలవుతుందని టాక్ వినిపిస్తోంది. నాని రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా 2027లో రిలీజ్ అవుతుందని చెప్పడం మనం చూశాం. ఈ ప్రాజెక్ట్ కు బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేశారని ఇప్పటికే ఫిల్మ్ నగర్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన హిట్ సినిమాతో ఇప్పటికే రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టారు నాని. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ సెట్స్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా భారీ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.




## 'కింగ్డమ్'కి పోటీగా మనోజ్ మినీ మల్టీస్టారర్

కొన్నిరోజుల క్రితం మంచు ఫ్యామిలీలో గొడవలు జరిగాయి. ప్రస్తుతం అంతా సైలెంట్ గా ఉన్నారు. ?అయితే వివాదం నడుస్తున్న టైంలో కన్నప్ప గురించి మనోజ్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తన సినిమాకు భయపడే విష్ణు 'కన్నప్ప' వాయిదా వేశాడని చెప్పుకొచ్చాడు. అసలు విషయానికొస్తే.. ఏప్రిల్ 25న వస్తుందనుకున్న కన్నప్ప సినిమాని జూన్ 27కి వాయిదా వేశారు. ఇదే టైంలో మంచు మనోజ్ 'భైరవం' కూడా చాలారోజులుగా వాయిదా పడుతూ వస్తోంది. లెక్క ప్రకారం గత డిసెంబరులోనే రిలీజ్ ప్లాన్ చేశారు. మరి ఓటీటీ డీల్ కుదరకపోవడమే, మరేదైనా కారణాలు తెలియదు గానీ రిలీజ్ లేటు చేస్తూ వచ్చారు. ఫైనల్ గా ఇప్పుడు కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మే 30న థియేటర్లలోకి వస్తామని పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే మనోజ్ ఆశపడ్డట్లు ఈసారి అన్న విష్ణు 'కన్నప్ప'తో పోటీ పెట్టుకోలేదు. అదే టైంలో విజయ్ దేవరకొండ 'కింగ్డమ్'కి పోటీగా బరిలో నిలిచారు. మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మినీ మల్టీస్టారర్ కి విజయ్ కనకమేడల దర్శకుడు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత..
## అప్రమత్తంగా ఉండాలని రాజమౌళి విజ్ఞప్తి



భారత్ – పాకిస్తాన్ దేశల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత సైన్యానికి తన మద్దతును తెలియజేస్తూ దేశ ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు. దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న సాయుధ బలగాలను ఆయన ప్రశంసించారు. ఈ సున్నితమైన సమయంలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. "మన దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న ధైర్యవంతులైన మన భారతీయ సాయుధ బలగాలకు వందనం. వారి ధైర్యం స్ఫూర్తితో, శాంతి మరియు ఐక్యతతో కూడిన భవిష్యత్తును నిర్మించడానికి మనం ఒక దేశంగా కలిసి నిలబడదాం. మీరు భారత సైన్యం యొక్క కదలికలను చూసినట్లయితే, వారి ఫోటోలను లేదా వీడియోలను తీయవద్దు. వాటిని షేర్ చేయవద్దు. ఇలా చేయడం వలన మీరు శత్రువుకు సహాయం చేస్తున్న ప్రమాదం ఉంది. ధృవీకరించని వార్తలు లేదా పుకార్లను ఫార్వర్డ్ చేయడం ఆపండి. మీరు శబ్దం సృష్టించాలని శత్రువు కోరుకుంటున్నాడు. ప్రశాంతంగా, అప్రమత్తంగా, సానుకూలంగా ఉండండి. విజయం మనదే, అని రాజమైళి రాసుకోచ్చాడు. సినిమాల విషయానికొస్తే, రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి 'ఎస్ఎస్ఎంబీ29 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. రచయిత విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తున్నాడు.



### థగ్ లైఫ్' ఈవెంట్ వాయిదా..
## ఇది వేడుకల సమయం కాదు

కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్'. మే 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సి ఉంది. అయితే, భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్ హాసన్ ప్రకటించారు. ఇలాంటి సమయంలో భారత పౌరలకు ఇబ్బంది కలిగించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'ఆర్ట్ కెన్ వెయిట్.. ఇండియా కమ్స్ ఫస్ట్' అనే శీర్షికతో కమల్ హాసన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, మే 16న జరగాల్సిన 'థగ్ లైఫ్' ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం. తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాము. మన సైనికులు మన మాతృభూమి రక్షణలో అచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ద సంఘీభావం కోసం నిర్ణయం తీసుకున్నాం. వేడుకలకు ఇదీ సరైన సమయం కాదని నేను నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం' అని ఆయన పంచుకున్నారు. 'నాయగన్' (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్ హాసన్– మణిరత్నం కాంబినేషన్‌లో 'థగ్ లైఫ్' సినిమా వస్తుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యా లక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతదర్శకుడిగా, రవి కె. చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# పాక్ కుయుక్తులు..
# భారత్ సీరియస్ వార్నింగ్

**ఢిల్లీ:** భారత్‌లోని పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసిందని.. ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించిందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని.. ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశామని ఆమె స్పష్టం చేశారు. విదేశాంగశాఖ, రక్షణ శాఖ సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాక్ దాడులను తిప్పికొట్టామని.. పాక్ మిస్సైళ్లను కూల్చేశామని వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పాక్ జరుపుతున్న విచక్షణారహిత కాల్పుల్లో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు సహా 16 మంది మృతి చెందినట్లు ఆమె వెల్లడించారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మాట్లాడుతూ.. జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నాల్, ఫలోడి,భుజ్‌లో పాక్ సైన్యం దాడులు చేసిందని.. మేం చేసిన దాడులు ఎక్కడా రెచ్చగొట్టేలా లేవన్నారు. నియంత్రణ కచ్చితత్వంతో మేం కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశాం. మిలటరీ స్థావరాలపై మేం దాడి చేయలేదు. పాక్ దాడుల్లో 16 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సెక్టార్లలో పాక్ సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతోంది. పాకిస్తాన్ తనకేమీ సంబంధం లేదంటూ చేతులు కడుక్కునే ప్రయత్నం చేస్తోందని విక్రమ్ మిస్త్రీ అన్నారు. "పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే.. ఇంతకంటే ధీటుగా సమాధానం ఇస్తాం. 65 ఏళ్ల నుంచి భారత్‌ను పాక్ రెచ్చగొడుతున్నా సహనంగా ఉన్నాం. పాకిస్థాన్‌తో ఎలాంటి దౌత్యపరమైన చర్చలు జరపడం లేదు. ఐరాసతోనే పాకిస్థాన్ అబద్ధాలు చెప్పింది. పాక్‌లో ఉన్న టీఆర్ఎఫ్.. లష్కరే తొయిబాకు అనుబంధ సంస్థ. ఉగ్రవాదులతో తమకు




సంబంధం లేదని పాక్ బుకాయిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ కేంద్రం. మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదులు పాక్‌లో రక్షణ పొందుతున్నారు. బిన్ లాడెన్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. పాకిస్థాన్ ప్రోత్సహించిన ఉగ్రవాదులే.. పఠాన్‌కోట్, ముంబైలో దాడులు చేశారు. ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ అధికారులు హాజరయ్యారు. ఉగ్రవాదులకు అధికార లాంఛనాలతో పాక్ అంత్యక్రియలు చేసింది. ప్రార్థనా మందిరాలను టార్గెట్ చేశామని అబద్ధాలు చెప్తోంది. మేం ఎక్కడా ప్రార్థనా కేంద్రాలను టార్గెట్ చేయలేదు. పూంఛ్‌లో సిక్కు పౌరులపై పాక్ కాల్పులు జరిపింది. పాక్ కాల్పుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు, పహల్గాం ఉగ్రదాడి వల్లే ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. పల్గాహం ఉగ్రదాడికి నిన్న భారత్ సమాధానం చెప్పింది" అని విక్రమ్ మిస్త్రీ చెప్పారు.

# సవాల్ చేస్తే చావుదెబ్బే..

సవాల్ చేయడాలు, కుతంత్రాలు చేస్తూ కపటనాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్ ను హెచ్చరించారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ అని చెప్పిన రాజ్‌నాథ్ "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు. ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నాం." అని రాజ్ నాథ్ సింగ్ పాకిస్థాన్ కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్ ఇవాళ(గురువారం) కూడా కొనసాగుతోందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. భారతదేశ సంరక్షణ అన్నింటికంటే ముఖ్యమని ఆయన అన్నారు.



పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు చేసిన భారత సాయుధ దళాలను రాజ్ నాథ్ మరోసారి ప్రశంసించారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి, సాధికారతపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రక్షణ రంగంలో సార్వభౌమాధికారం ఉండాలని ప్రధాని మోదీ చెప్పేది ఇందుకేనని రాజ్ నాథ్ వెల్లడించారు. భారత్ వద్ద నైపుణ్యం పొందిన సైన్యంతో పాటు బలమైన ఆయుధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సైనికులు చూపిన సాహసాలకు దేశం గర్విస్తుందన్నారు. భారత రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రధాని మోదీ పదేళ్ల క్రితం చెప్పారని గుర్తుచేశారు. రక్షణ పరికరాల కోసం తీవ్రంగా శ్రమించామన్నారు. నేడు భారత్ ఉత్పత్తి చేస్తున్న రక్షణ పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. భారత రక్షణ రంగంలో క్వాలిటీ, క్వాంటిటీని పెంచుతూ వచ్చామన్నారు.

# దేశ సరిహద్దుల్లో హైఅలర్ట్.. సిద్ధంగా క్షిపణులు

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ ఉగ్రవాదదేశం ఏవిధంగా స్పందిస్తుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. పాక్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకంటించారు. రిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీచేశారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా



మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్‌లో విమానాల రాకపోకలపై ఈ నెల 9 వరకు నిషేధం విధించారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతోపాటు మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కట్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఎయిర్ పొట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, గంగానగర్, జైసల్మేర్, బర్మేర్‌లో జిల్లాల్లో స్కూళ్లను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. అత్యవసర సేవల్లో ఉండే ఉద్యోగుల సెలవులను రద్దుచేశారు.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది.. కేంద్రం ప్రకటన

**ఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీ నేతలు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీలకు ఆపరేషన్ సిందూర్ వివరాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఇక, వైఎస్సార్‌సీపీ తరఫున పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని అన్నారు. అనంతరం, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను అన్ని పార్టీలు సమర్థించాయి. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచాయి. ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతం. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న



ఆపరేషన్ వివరాలు ఇవ్వలేం. పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దు' అని చెప్పుకొచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఆపరేషన్ గురించి వివరించేందుకు ప్రభుత్వం తాజాగా అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. దేశమంతా ఐక్యంగా నిలబడాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని వినిపించింది. ఈ భేటీకి ముందు ప్రధాని మోదీ నివాసానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వచ్చారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులను ప్రధానికి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై అఖిలపక్ష నేతలకు వివరిస్తున్న కేంద్రం

పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ భేటీకి కేంద్రం తరఫున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.

## పాక్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం నిషేధం..
## తక్షణం అమల్లోకి రావాలని ఆదేశాలు జారీ




**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం ప్రభుత్వం నిషేధం విధించింది. దాయాది దేశం పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఓటీటీ వేదికల కంటెంట్‌ను నిలిపివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారత్‌లో పాక్ వెబ్ సిరీస్‌లు ఆగిపోనున్నాయి. సినిమాలు, పాటలు పాడ్ కాస్ట్ సహా మీడియా కంటెంట్ సేవలన్నీ రద్దు చేయాలన్నారు. వీటన్నింటిని అన్ని రకాల మీడియా కంటెంట్ ప్లాట్ ఫాం నుంచి తొలగించాలని భారత్‌కు చెందిన ఓటీటీ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్తాన్ మూలాలున్న ఓటీటీ కంటెంట్, ఓటీటీ వేదికలు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలు, మధ్యవర్తిత్వం ద్వారా అయ్యే ఏ ప్రసారమైనా ఇక పూర్తిగా నిలిపివేస్తున్నాం. పాకిస్తాన్ వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్ కాస్ట్‌లు సహా మీడియా కంటెంట్ ఏదీ ఇక భారత్‌లో అందుబాటులో ఉండదు. సబ్‌స్క్రిప్షన్, సహా ఇతర మార్గాల ద్వారా కంటెంట్ పొందుతున్న వారికీ ఇందులో ఏ మినహాయింపు లేదు. ఓటీటీ వేదికలు పాకిస్తాన్ కంటెంట్‌ను భారత్‌లో స్ట్రీమింగ్ చేయడానికి వీల్లేదు అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

## లాహోర్‌ను వీడండి..
## తమ పౌరులకు అమెరికా హెచ్చరిక




పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది. కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి. యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్-400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

## భారత్‌తో ఉద్రిక్తతలు..
## మనం పాపులం అంటూ జాతీయ అసెంబ్లీలో పాక్ నేత కన్నీరు




భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ సీనియర్ నేత ఒకరు జాతీయ అసెంబ్లీ వేదికగా కన్నీరుమున్నీరయ్యారు. పాక్‌ను దేవుడే కాపాడాలని రోదించారు. పాక్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు, మాజీ ఆర్మీ అధికారి మేజర్ తహీర్ ఇక్బాల్ ఆవేదన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. "మనమందరం బలహీనులం, పాపులం.. మనల్ని అల్లాహ్‌నే కాపాడాలి" అంటూ ఆయన రోదించారు. ఈ ప్రసంగం పూర్వాపరాల వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అనేక మంది కామెంట్ చేస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రమూకల దాడితో భారత్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో అమాయకులు బలైనందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ లాంచ్ చేసింది. బుధవారం రాత్రి సమయంలో మిసైల్, డ్రోన్ దాడులతో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తరువాత కవ్వింపు చర్యలకు దిగిన పాకిస్థాన్.. భారత్‌లోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఆర్టిలరీ, డ్రోన్ దాడులకు ప్రయత్నించింది. అయితే, పాక్ చర్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ యత్నాలను విఫలం చేసింది. అంతేకాకుండా, భారత సాయుధ దళాలు పాక్‌లోని పలు ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ధ్వంసం చేశాయి. ప్రస్తుతం సరిహద్దు వెంబడి ఉన్న కుప్వారా, బారాముల్లా, రాజౌరీల్లో పాక్ ఆర్టిలరీ దాడులకు పాల్పడుతోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.